Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 133 | హైదరాబాద్ | ఆదివారం 05 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# బీఆర్ఎస్‌కు కవిత మాస్టర్ స్ట్రోక్!

## కొత్త పార్టీ టీఆర్ఎస్?.. పాత పేరుతో వస్తానని ప్రకటన



- కలకలం సృష్టిస్తున్న జాగృతి అధ్యక్షురాలు
- కేడర్‌ను రెండుగా చీల్చడమే లక్ష్యమా?
- పక్కా వ్యూహంతో ముందడుగు

తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) ఈ పేరు తెలంగాణ ప్రజల్లో ఓ వైబ్ క్రియేట్ చేసింది. ఉద్యమ సమయం నుంచి ప్రజలు ఈ పేరును ఓన్ చేసుకున్నారు. కేసీఆర్ పెట్టిన ఈ పార్టీని తమ ఇంటి పార్టీగా భావించారు. ఉద్యమ సమయంలోనే కాకుండా.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా రెండుసార్లు టీఆర్ఎస్‌కు అధికారం కట్టబెట్టారు.

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**

చాలా మంది వద్దంటున్నా వినకుండా కేసీఆర్ పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చారు. కొత్త పేరులో తెలంగాణ ఆత్మ కానీ.. తెలంగాణ సెటిమెంట్ కానీ లేదన్న భావన ప్రజల్లో వ్యక్తమైంది. అది గత ఎన్నికల్లో పార్టీని ప్రజలకు దూరం చేసిందని అభిప్రాయం కూడా ఉంది. అయితే, తెలంగాణ సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్)ను ఇప్పుడు కేసీఆర్ తనయ.. పార్టీ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీని పెట్టేందుకు సమాయత్తం అవుతున్న



కల్వకుంట్ల కవిత ఓన్ చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ పేరుతో తెలంగాణ ప్రజలకు దగ్గరయ్యే

- మిగతా 2వ పేజీలో



# కేరళలో ఎల్‌డీఎఫ్ ఇక ఇంటికే..

## వామపక్ష ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది

- ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల మధ్య రహస్య స్నేహం
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజం

కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి కౌంట్‌డౌన్ మొదలైందని తేల్చిచెప్పారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తంచేశారు. శనివారం కేరళ రాష్ట్రం పథనంతిట్ట జిల్లాలోని తిరువల్లలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు.

- 2లో



# రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే..

## బీహార్ గ్యాంగ్‌ను తలపించేలా కాంగ్రెస్ తీరు

రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్టా? లేనట్టా?

క్యాంపు ఆఫీస్‌పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్

ప్రతిపక్ష నేత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే దాడి చేశారని, ఇది ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అని మాజీమంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు.

- 2లో



ప్రముఖ ఆలయాల పరిసరాల్లో...

# తిరుమల నిబంధనలు

## రాజకీయ కార్యకలాపాలను అనుమతించొద్దు

విశాలమైన రోడ్లు, పచ్చదనం పరిఢవిల్లేలా అభివృద్ధి.. బాసరపై సమీక్షలో సీఎం

రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహా నిబంధనల్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవాదాయ శాఖను ఆదేశించారు. దేవాలయాల వద్ద రాజకీయ సభలు, జెండాలు, ప్రదర్శనలను పూర్తిగా నిషేధిస్తూ ఆధ్యాత్మిక వాతావరణానికి పెద్దపీట వేయాలని సూచించారు. బాసరలోని జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధి పనులపై శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్ష సందర్భంగా సీఎం ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. బాసర ఆలయాన్ని సంప్రదాయాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలన్నారు.

- 2లో



## నేడు హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

హైదరాబాద్‌కు చేరుకున్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

మర్యాదపూర్వకంగా కలిసిన రేవంత్‌రెడ్డి

- 2లో



# దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు

## లోక్‌సభ స్థానాల పెంపుపై ప్రధాని మోదీ స్పష్టీకరణ

- ఆ రాష్ట్రాల్లో స్థానాలు తగ్గవు
- అన్యాయం జరుగుతుందన్నది దుష్ప్రచారమే
- స్థానాల పెంపుతో రాష్ట్రాలన్నింటికీ సమాన లబ్ధి
- కేరళలోని తిరువల్లలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ర్యాలీలో మోదీ

- 2లో



# ఇది ప్రజాస్వామ్య జయకేతనం

## ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం హర్షణీయం

- కామ్రేడ్ల పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 2 మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం

అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠా లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఎంతో హర్షణీయమని, ఇది ప్రజాస్వామ్య జయకేతనమని కేటీఆర్ పేర్కొన్నారు.

- 2లో



- 2లో

# ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి బీఆర్ఎస్ కైవసం

చైర్మన్ సుదర్శన్‌రెడ్డి ఇబ్రహీంపట్నం, శ్యామల వైస్ చైర్ పర్సన్ , గొడిసల సంధ్యారాణి చైర్‌పర్సన్ క్యాతనపల్లి , మిట్టపల్లి సరిత వైస్ చైర్ పర్సన్

ఎట్టకేలకు ముగిసిన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

# దిగిరాకుంటే నరకమే!

## మరో 48 గంటలే మిగిలింది: ట్రంప్ హెచ్చరికలు

- అణుకేంద్రంపై బాంబుల వర్షం
- కె10 ఫైటర్ జెట్‌ను కూల్చిన ఇరాన్
- మరో కె10 విమానంపైనా దాడులు?
- రెండు బ్లాక్‌హాక్ హెలికాప్టర్లకూ నష్టం

హార్మూజ్ జలసంధిని మరో 48 గంటల్లో బేషరతుగా తెరవాలని ఇరాన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. లేదంటే కనీవినీ ఎరగని వినాశనానికి ఆ దేశం సిద్ధపడాల్సి ఉంటుందన్నారు. శనివారం ఈ మేరకు స్వీయ సామాజిక మాధ్యమం ట్రూత్‌సోషల్‌లో ఆయన పోస్టు పెట్టారు. "హార్మూజ్‌ను తెరిచేందుకు మీకిచ్చిన గడువు ఏప్రిల్ 6తో ముగుస్తోంది. ఆలోపే ఒప్పందానికి రండి. లేదంటే భారీ దాడులతో మీకు అక్షరాలా నరకం చవిచూపిస్తాం"అంటూ బెదిరింపులకు దిగారు.



- 2లో

# దిగిరాకుంటే నరకమే!

**దుబాయ్, ఏప్రిల్ 04**

అయితే, ఇరాన్ శక్తిసామర్థ్యాలు గొప్పవంటూ ఈ సందర్భంగా ట్రంప్ అంగీకరించడం విశేషం. 'ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన దేశాల్లో ఒకదానితో 32 రోజులుగా మేం సైనిక పోరాటం చేస్తున్నాం'అని ఆయన చెప్పుకొచ్చారు! ఇరాన్‌పై శనివారం కూడా ఇజ్రాయెల్, అమెరికా ముమ్మరంగా దాడులు కొనసాగించాయి. బుషెహర్‌లోని అణు విద్యుత్కేంద్రమే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించాయి. ప్లాంటుపై క్షిపణి దాడులు జరిగినట్టు అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) వెల్లడించింది. "దాడిలో సెక్యూరిటీ గార్డు మరణించాడు. కాకపోతే రేడియేషన్ లీకేజీ వంటిదేమీ సంభవించకపోవడం కాస్త ఊరట"అని తెలిపింది. ఇది ఇటీవలి కాలంలో ఇరాన్ అణుకేంద్రాలపై జరిగిన నాలుగో దాడి. టెహ్రాన్‌లో ఒక పెట్రో కెమికల్ ప్లాంట్‌పైనా భారీగా క్షిపణి దాడులు జరిగాయి. రాజధాని టెహ్రాన్ దాడులతో దద్దరిల్లింది. నగరంలోని పలు క్షిపణి నిల్వ కేంద్రాలను నేలమట్టం చేసినట్టు ఇజ్రాయెల్ పేర్కొంది. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై భారీగా ప్రతి దాడులకు దిగింది. దుబాయ్‌లోని ఒరాకిల్ ప్రధాన కార్యాలయంపై డ్రోన్లతో దాడి చేసింది. దాంతో భవనానికి భారీ రంధ్రం పడ్డ ఫుటేజీ వైరల్‌గా మారింది. తమపైకి ఇరాన్ ప్రయోగించిన 23 బాలిస్టిక్ క్షిపణులు, 56 డ్రోన్లను కూల్చేసినట్టు సౌదీ అరేబియా ప్రకటించింది. తమపై 8 డ్రోన్ దాడులు జరిగినట్టు బహ్రెయిన్ తెలిపింది.

శుక్రవారం నాటి ఇరాన్ దాడుల్లో ఎఫ్15ఇ స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమానంతో పాటు ఎ10 వార్ థగ్ ఫైటర్ జెట్‌ను కూడా అమెరికా కోల్పోయిట్టు తెలుస్తోంది. అయితే, "ఎ10 తాలూకు శకలాలు కువైట్ భూభాగంలో పడ్డాయి. దాంతో పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు"అని అమెరికాకు చెందిన పలు వార్తా సంస్థలు పేర్కొన్నాయి. ఎఫ్15ను ఇరాన్ తమ గగనతలంలోనే కూల్చేయడం తెలిసిందే. అందులోని పైలట్‌తో పాటు గన్నర్ సురక్షితంగా బయటపడ్డారు. వారు నైరుతి ఇరాన్‌లోని కొగిలుయె, బోయర్‌అహ్మద్ కొంత ప్రాంతంలో కిందకు దూకారు. అమెరికా ప్రత్యేక సైనిక దళాలు వెంటనే రగంలోకి దిగి వారిలో ఒకరిని కాపాడి తీసుకెళ్లాయి. మరొకరి కోసం శనివారం కూడా ముమ్మర గాలింపు కొనసాగుతోంది. ఇరాన్ కూడా అతన్ని ఎలాగైనా నిర్బంధించేందుకు విశ్వప్రయత్నం చేస్తోంది. శుక్రవారం నాటి రెస్క్యూ ఆపరేషన్ సందర్భంగా రెండు అమెరికా హెచ్‌హెచ్60డబ్ల్యు జాలీ గ్రీన్2 బ్లాక్‌హాక్ హెలికాప్టర్లు కూడా ఇరాన్ దాడుల్లో దెబ్బ తిన్నట్టు సమాచారం. అవి కష్టమ్మీద ఇరాన్ భూభాగాన్ని దాటి సురక్షిత స్థానానికి చేరినా వాటి పైలట్లు గాయపడ్డట్టు తెలుస్తోంది. శుక్రవారమే మరో ఎ10 యుద్ధ విమానం కూడా ఇరాన్ దాడుల్లో దెబ్బ తిన్నట్టు అమెరికా సైనిక వర్గాలను ఉటంకిస్తూ అక్కడి వార్తా సంస్థలు పేర్కొనడం విశేషం. "ఒక ఇంజన్ విఫలమైంది. దాంతో అది సింగిల్ ఇంజన్‌తోనే అతి కష్టమ్మీద గల్ఫ్‌లోని వైమానిక స్థావరానికి చేరుకుంది"అని వెల్లడించాయి! అయితే ఈ ఉదంతం చర్చల ప్రక్రియను ప్రభావితం చేయబోదని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ భూభాగంపై అమెరికా యుద్ధవిమానాలను కోల్పోవడం ఇదే తొలిసారి కావడం విశేషం! అగ్ర రాజ్యం చివరిసారిగా 2003లో ఇరాక్ యుద్ధ సమయంలో ఏ10 థండర్‌బోల్ట్ యుద్ధ విమానాన్ని కోల్పోయింది. టెహ్రాన్: శత్రు దేశ పైలట్ అనే ప్రతీకారేచ్ఛతో తన కుమారుడికి హాని తలపెట్టొద్దని అమెరికా పైలట్ తల్లి చేసిన విజ్ఞప్తికి ఇరాన్ తనదైన రీతిలో బదులిచ్చింది. దాడి కోసం వచ్చి తమ గగనతలంపై చక్కర్లు కొడుతున్న అమెరికా యుద్ధవిమానాలను ఇరాన్ శుక్రవారం నేలకూల్చడం తెల్సిందే. దీంతో పైలట్లు బయటకు దూకేయగా ఒకరిని అమెరికా, ఇజ్రాయెల్ సేనలు రక్షించి వెంటతీసుకెళ్లాయి. మరో పైలట్‌జాడ తెలీడం లేదు. అతడిని ఇరాన్ బంధించిందని కథనాలు వెలువడ్డాయి. దీంతో ఒక పైలట్ తల్లి విజ్ఞప్తిచేశారు. "ఎఫ్15 ఫైటర్‌జెట్ పైలట్లకు హాని తలపెట్టకండి. వారిలో ఒకతను నా కుమారుడు"అని ఆమె వేడుకున్నారు.

దీంతో పాకిస్తాన్, దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయాలు దీటుగా స్పందించాయి. "ఇరాన్ కస్టడీకంటే మీ కుమారులకు డొనాల్డ్ జూనియర్ ట్రంప్‌తోనే ముప్పు ఉంది. అమెరికా రెస్క్యూ టీమ్‌లకు దొరక్కుండా మా కస్టడీలోనే వాళ్లు ఉంటే బాగుంటుందని కోరుకోండి. అమెరికాకు దొరికితే ఏమేం రహస్యాలు వెల్లడించారని చెప్పి చిత్రవధ చేస్తారు. ముస్లింలుగా, నాగరికత తెల్సిన ఇరానియన్లుగా మాకు మీ వాళ్లను ఎలా చూసుకోవాలో తెలుసు. మర్యాదతో, గౌరవప్రదంగా చూసుకుంటాం. అమానవీయ యూదనీతుల కంటే యుద్ధనీతులు మాకు బాగా తెలుసు. యుద్ధఖైదీలను పద్ధతిగా చూసుకుంటాం. మేం ఆలోచనల్లో అమెరికా మాదిరి రాతియుగంలో బతకట్లేము"అని ఎంబసీలు బదులిచ్చాయి.

### బోర్ కొడుతోంది, ఏమన్నా మాట్లాడండి! ట్రంప్ బెదిరింపులపై ఇరాన్ ఎద్దేవా

ట్రంప్ తాజా హెచ్చరికలను ఇరాన్ తేలిగ్గా తీసిపడేసింది. అమెరికాతో చర్చలకు తామే దిగొచ్చామన్న ట్రంప్ వ్యాఖ్యలను మరోసారి ఖండించింది. అధ్యక్షుని మాటలకు ఇప్పుడె వరూ పెద్దగా విలువ ఇవ్వడం లేదనే అర్థం వచ్చేలా జింబాబ్వేలోని ఇరాన్ దౌత్య కార్యాలయం శనివారం ఎక్స్‌లో పోస్టు పెట్టింది! "మాకు బాగా బోర్ కొడుతోంది. ఏదో ఒకటి మాట్లాడండి"అంటూ ట్రంప్ మాటతీరును ఎద్దేవా చేసింది. అమెరికాతో కాల్పుల విరమణ చర్చలకు ఇప్పటి దాకా ససేమిరా అంటూ వచ్చిన ఇరాన్ ఎట్టకేలకు అందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. చర్చల నిమిత్తం పాక్ వెళ్లేందుకు తామెప్పుడూ తిరస్కరించలేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ శనివారం స్పష్టం చేశారు.

## దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు

**తిరువల్ల (కేరళ), ఏప్రిల్ 04**

లోక్‌సభ స్థానాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయమూ జరగబోదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. జనాభా ఆధారంగా ఆ రాష్ట్రాల్లో పెరిగే లోక్‌సభ స్థానాల సంఖ్య స్వల్పంగానే ఉండనుందన్న వార్తలను కొట్టిపారేశారు. "జనాభా పెరుగుదలను నియంత్రించిన కారణంగా దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాల సంఖ్యను తగ్గించే ప్రసక్తే ఉండబోదు. లోక్‌సభ స్థానాల సంఖ్య పెంపుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకూ లబ్ధి కలుగుతుంది"అని వెల్లడించారు. శనివారం కేరళలోని తిరువల్లలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. "దక్షిణాది రాష్ట్రాల్లో జన సంఖ్య తగ్గిన కారణంగా అక్కడ లోక్‌సభ స్థానాల సంఖ్యను తగ్గిస్తారంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఇందులో ఏ మాత్రమూ వాస్తవం లేదు. సీట్ల పెంపులో భాగంగా దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు ఏ మాత్రమూ తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. ఈ విషయంలో వాటి ప్రయోజనాలను పరిరక్షించేందుకు పార్లమెంటు అన్ని చర్యలూ తీసుకుంటుంది"అని ప్రకటించారు. "కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, గోవా, తెలంగాణ తదితర రాష్ట్రాలు జనాభా పెరుగుదలను విజయవంతంగా కట్టడి చేశాయి. జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉందన్న కారణంగా అవి లోక్‌సభ స్థానాలను కోల్పోవడానికి వీల్లేదు. స్థానాల పెంపులో వాటికి ఎలాంటి అన్యాయమూ జరగబోదు"అని చెప్పారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను ఏప్రిల్ 16 నుంచి 18 దాకా మూడు రోజుల పాటు పొడిగించిన విషయాన్ని మోదీ గుర్తు చేశారు. లోక్‌సభతో పాటు రాష్ట్రాల అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టానికి సవరణలకు ఆ సందర్భంగా ఆమోదముద్ర పడనుందని మోదీ వెల్లడించారు. "లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో మహిళలకు 33 శాతం కేటాయించేలా నారీ శక్తి వందన్ అధినియమ్ చట్టం తీసుకొచ్చాం. దానిపై పార్లమెంటు మూడు రోజుల పాటు చర్చించి మరింత ముందుకు తీసుకెళ్లనుంది. తద్వారా 2029 నుంచి పార్లమెంటులో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం దక్కేలా చూడటమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే నారీ శక్తి అధినియమ్ సవరణ బిల్లుకు మద్దతివ్వాలని అన్ని పార్టీలకూ విజ్ఞప్తి చేస్తున్నా"అన్నారు. "ఎన్డీఏ విధానాల అతి పెద్ద లబ్ధిదారులు మహిళలేనని మోదీ చెప్పుకొచ్చారు. "మహిళా సాధికారత, వారికి సముచిత ప్రాతినిధ్యం మా ప్రాథమ్యాలు. మహిళల సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. ప్రతి ఇంటికీ టాయ్‌లెట్ సౌకర్యం కల్పించాం. లఖ్‌పతి దీదీ వంటి పథకాలు తెచ్చాం. మహిళల పేరిటే ఇళ్ల నిర్మాణం చేపట్టాం. జన్‌ధన్ ఖాతాలు తెరిచాం. వారికి ముద్రా లోన్లు అందేలా చేశాం. దాంతో ఎందరో మహిళలు సొంత వ్యాపారాలు మొదలు పెట్టడమే గాక వాటిని విజయవంతంగా నడుపుతూ రాణిస్తున్నారు"అని వివరించారు. లోక్‌సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతమున్న 543 నుంచి 816కు పెంచాలని మోదీ సర్కారు నిర్ణయించడం తెలిసిందే. ఈ విషయమై ఎన్డీఏ పక్షాలతో పాటు పలు కాంగ్రెసేతర పార్టీలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల సమావేశమయ్యారు. జనాభా ప్రాతిపదికగా కాకుండా ప్రతి రాష్ట్రంలోనూ 50 శాతం మేరకు స్థానాలను పెంచనున్నట్టు వెల్లడించారు. మహిళలకు 33 శాతం చొప్పున లోక్‌సభలో 273 స్థానాల దాకా వారికి రిజర్వు చేయనున్నారు. ఇందుకు వీలుగా డీ లిమిటేషన్ బిల్లుతో పాటు మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లును కూడా మోదీ సర్కారు పార్లమెంటు ముందు పెట్టనుంది. ఇందుకు వీలుగా, ఏప్రిల్ 2న నిరవధికంగా వాయిదా పడాల్సిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను మరో మూడు రోజుల పాటు పొడిగించారు. లోక్‌సభ స్థానాల పెంపు నిర్ణయాన్ని, అందుకు ఎంచుకున్న సమయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రశ్నించింది. నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ఈ ఎత్తుగడకు దిగిందని విమర్శించింది. లోక్‌సభ స్థానాల పెంపు విషయంలో అన్ని పార్టీలను సంప్రదించకుండా మోదీ సర్కారు ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించింది. దక్షిణాది రాష్ట్రాలు జనాభాను కట్టడి చేసినందుకు అక్కడ లోక్‌సభ స్థానాలను తగ్గించి వాటిని శిక్షించరాదని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## నేడు హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణానికి శంకుస్థాపన నిమిత్తం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శనివారం హైదరాబాద్‌కు విచ్చేశారు. శంషాబాద్ విమానాశ్రయం వద్ద హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్‌తోపాటు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పి.శ్యాంకోశీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరాజు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం సీజేఐ గౌరవార్థం శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, ఇతర న్యాయమూర్తులు, అధికారులు హాజరయ్యారు. అత్యాధునిక వసతులతో బుద్వేలులో నిర్మిస్తున్న హైకోర్టు నూతన భవనం పనులు కొనసాగుతుండగా... రెండోదశలో భాగంగా న్యాయమూర్తుల క్వార్టర్ల నిర్మాణానికి సీజేఐ సూర్యకాంత్ ఆదివారం ఉదయం 10.30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎంతోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎస్.వి.భట్టి, జస్టిస్ ఆలోక్ అరాధే, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొననున్నారు.

## ఇది ప్రజాస్వామ్య జయకేతనం

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎన్నికైనవారికి శనివారం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందుకోసం శక్తివంచన లేకుండా కృషిచేసిన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌కు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. అడ్డదారుల్లో వీటిని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నిరకాల ప్రలోభాలు పెట్టి నా, రకరకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా వేటికీ లొంగకుండా మొక్కవోని దీక్షతో ఒక్క తాటిపై నిలిచిన కౌన్సిలర్లకు సెల్యూట్‌చేశారు. క్యాతనపల్లి మున్సిపా లిటీని కైవసం చేసుకునేందుకు మిత్రపక్షమైన సీపీఐ కామ్రేడ్లు అడుగడుగునా కనబరిచిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అణచివేతకు, బెదిరింపులకు, అవినీతి అక్రమాలకు, అప్రజాస్వామిక చర్యలకు తెలంగాణలో తావులే దని ఈ తీర్పు తేల్చిచెప్పిందని స్పష్టంచేశారు. రెండున్నరేళ్లలోనే పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్‌కు ప్రజా క్షేత్రంలో కౌంట్ డౌన్ మొదలైందని ఈ ఫలితాలు నలుదిశలా చాటి చెప్పాయని తెలిపారు. అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టించిన గులాబీ జెండా సైనికులను పార్టీ ఎప్ప టికీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ విజయాలు అందించిన స్ఫూర్తిని కొనసాగిద్దాం.. కోట్లాడి తెచ్చు కున్న తెలంగాణను అడుగడుగునా విధ్వం సం చేస్తున్న రేవంత్ సర్కారుకు బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు.

## ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి బీఆర్ఎస్ కైవసం

### ఖానాపూర్‌లో ఎన్నిక నేటికి వాయిదా

**ఇబ్రహీంపట్నం/ఖానాపూర్, ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**

పెండింగ్‌లో ఉన్న మూడు మున్సిపాలిటీల్లో రెండుచోట్ల చైర్మన్ ఎన్నిక ముగిసింది. ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి పీఠాలను బీఆర్ఎస్ కైవసం చేసుకోగా, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిసెల సంధ్యారాణి, వైస్‌చైర్‌పర్సన్‌గా సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికల్లో మొత్తం 22 మంది కౌన్సిలర్లకు గాను బీఆర్ఎస్, సీపీఐకి చెందిన 14మంది హాజరయ్యారు. కోరం ఉండడంతో ఎన్నిక సజావుగా పూర్తయింది. ఏడుగురు కాంగ్రెస్, ఓ స్వతంత్ర అభ్యర్థి, ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉన్న మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ ఎన్నికకు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, కోవ లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, సీపీఐ నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ చైర్‌పర్సన్ పీఠం గెలుచుకోకుండా మంత్రి వివేక్ కుట్ర చేసి జైలుకు పంపారని ఆరోపించారు. చెన్నూరు ఎమ్మెల్యే, మంత్రి వివేక్ స్పందిస్తూ తాము ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక జరిగేలా చూస్తే రెండు సార్లు బీఆర్ఎస్ నాయకులే ఆటంకం కలిగించారని తెలిపారు.

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్‌పర్సన్ పీఠం ఎన్నికపై చిక్కుముడి వీడి పోయింది. 50 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత శనివారం ఎట్టకేలకు ఎన్నిక ప్రక్రి య ముగిసింది. నాటకీయ పరిణామాల మధ్య రెండుసార్లు ఎన్నికల ప్రక్రియ వాయిదాపడటం.. వివాదం కోర్టుకు చేరడం తెలిసిందే. ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు శనివారం భారీ పోలీసు బందోబస్తు మధ్య ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఎక్స్‌అఫీయో సభ్యుడు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన టేకుల సుదర్శన్‌రెడ్డి చైర్మన్‌గా, బీజేపీకి చెందిన ముత్యాల శ్యామల వైస్‌చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక మూడోసారి వాయిదా పడింది. గతంలో బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు గైర్హాజరవడంతో కోరం లేక అధికారులు ఎన్నిక నిర్వహించలేదు. తాజాగా శనివారం మూడోసారి చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో చేతులెత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో అక్కడున్న అధికారులతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. అధికారులు మొదట సంతకాల సేకరణ చేపట్టగా, కొందరు కౌన్సిలర్లు కాంగ్రెస్ కౌన్సిలర్ సత్యంకు మద్దతుగా చేతులు ఎత్తారు. అయితే తాము సంతకాలు సేకరిస్తున్నామని, తర్వాత ఓటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. తర్వాత బీజేపీ అభ్యర్థి అంకం మౌనిక పేరును అధికారులు ముందుగా ప్రతిపాదించారు. దీంతో వెడ్మ బొజ్జు అభ్యంతరం తెలిపారు. దీంతో గందరగోళం నెలకొంది. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు బారికేడ్లు తోసుకుంటూ కార్యాలయంలోకి వెళ్లారు. ఈ క్రమంలో బీజేపీ కౌన్సిలర్ సత్యవతి స్పృహ కోల్పోవడంతో అధికారులు ఎన్నికలను ఆదివారానికి వాయిదా వేశారు. సత్యవతిని ఆస్పత్రికి తరలించారు.

### 'వీ లవ్ యూ వివేక్'..: బాల్క సుమన్

రామకృష్ణాపూర్: మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక అనంతరం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని ఉద్దేశిస్తూ..'వీ లవ్ యూ వివేక్.. గతంలో మంత్రి నన్ను తమ్ముడిగా భావిస్తున్నానని చెప్పారు. ఇప్పుడు తమ్ముడిగానే నేనొక విజ్ఞప్తి చేస్తున్న. క్యాతనపల్లి అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలి'అని వ్యాఖ్యానించారు. శనివారం మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలోని తన నివాసంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి సుమన్ విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలప్పుడు రాజకీయాలుండాలి తప్ప ఆ తర్వాత ప్రజల అభివృద్ధి కోసం అన్ని పార్టీ లు కలిసికట్టుగా పని చేయాల్సిన అవస రం ఉందన్నారు. సమావేశంలో మాజీ ఎ మ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, మాజీ ఎ మ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, మాజీ మేయర్ రవీందర్‌సింగ్, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సీపీఐ రాష్ట్ర కా ర్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, రామడుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు కవిత మాస్టర్ స్ట్రోక్!

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**పాత పేరుతో వస్తానని హింట్ :** తెలంగాణ రాజకీయాల్లో, బీఆర్ఎస్‌లో కవిత కలకలం సృష్టిస్తున్నారు. తాజాగా ఆమె పాత పార్టీ పేరుతో వస్తానని ప్రకటించడం చర్చనీయాం శంగా మారింది. టీఆర్ఎస్.. బీఆర్ఎస్‌గా మారిన తర్వాత టీఆర్ఎస్ అనే పార్టీ పేరు ఖాళీగా ఉంది. దానిని ఉపయోగించుకుంటే అధికార కాంగ్రెస్ సహా.. రానున్న రోజుల్లో అధికారం చేపడుతామని చెప్పుకునే బీజేపీకి, ఇక తన తండ్రి.. పార్టీ వ్యవస్థాపకుడు కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు ఒక విధంగా షాక్ అనే పొలిటికల్ సర్కిళ్లలో చర్చసాగుతోంది. కల్వకుంట్ల కవిత తెలంగాణ సెంటిమెంట్‌ను ఒన్ చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు ఆమె మాటలను బట్టి తెలుస్తోంది. కేసీఆర్ తన టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చడంతో రాష్ట్రంలో ప్రత్యేక ప్రాంతీయ పార్టీ అనే ముద్ర పోయింది. కేటీఆర్ ఎన్నిసార్లు బీఆర్ఎస్ తెలంగాణ పార్టీ అని మొత్తుకుంటున్నా, ప్రజల్లో తెలంగాణ అనే ఎమోషన్ మునుపటిలా పండటం లేదు. ఈ క్రమంలో కవిత మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరుతో రంగంలోకి దిగితే, అది తెలంగాణ ఆత్మగౌరవానికి కేరాఫ్‌గా మారే అవకాశం ఉంది. ఎమోషనల్ పాలిటిక్స్‌లో కవితకున్న పట్టు, ముఖ్యంగా తెలంగాణ జాగృతి ద్వారా ఆమె నిర్మించుకున్న నెట్‌వర్క్ ఈ వ్యూహానికి బలాన్ని ఇస్తాయి. ఒకవేళ కవిత సొంతంగా టీఆర్ఎస్ పార్టీని పెడితే, అది బీఆర్ఎస్ కోలుకోలేని దెబ్బ అవుతుంది. పార్టీ కేడర్ రెండుగా చీలిపోయే ప్రమాదం ఉంది. బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న పాత టీఆర్ఎస్ నేతలందరూ కవిత వైపు మొగ్గు చూపే అవకాశం మెండుగా ఉంది. కేసీఆర్ జాతీయ రాజకీయాల కలల కోసం తెలంగాణ అస్తిత్వాన్ని పణంగా పెట్టారనే వాదనను కవిత తెరపైకి తెస్తే, అది సొంత కుటుంబంలోనే పెద్ద రాజకీయ చీలికకు దారితీస్తుంది. కేటీఆర్ నాయకత్వాన్ని వ్యతిరేకించే వర్గానికి కవిత ఒక ప్రత్యామ్నాయ శక్తిగా మారి, వారిద్దరి అంచనాలను తలకిందులు చేయగలదు.కవిత టీఆర్ఎస్ పేరిట పార్టీ పెట్టి.. నాన్న పెట్టిన పార్టీని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడటానికే నేను మళ్లీ టీఆర్ఎస్‌ను తెచ్చాను అనే ఎమోషనల్ కార్డ్ ప్లే చేస్తే, తెలంగాణ ఓటర్లు మళ్లీ అటువైపు మళ్లే ఛాన్స్ ఉంది. తెలంగాణకు ఇప్పుడు కావాల్సింది ఒక బలమైన ప్రాంతీయ గొంతుక. కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో, తెలంగాణ పార్టీ అనే ముద్రతో వచ్చే ఎవరికైనా ఇక్కడ ఆదరణ లభిస్తుంది. కవిత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటే, అది బీఆర్ఎస్‌కు పెను గండంగా మారుతుంది.

## ప్రముఖ ఆలయాల పరిసరాల్లో... తిరుమల నిబంధనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**

తొలుత దేవాదాయశాఖ అధికారులు బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయం అవుతుందని తెలిపారు. మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి.. పలు మార్పులు సూచించారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. 'ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణానికి బయటే నిలిచిపోవాలి. ఆలయ ప్రాంగణంలోకి కేవలం ఎలక్ట్రిక్ వాహనా(ఈవీ)ల ద్వారానే చేరుకునేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం అధికారుల్ని ఆదేశించారు. 'ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలి. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేయాలి. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో పరిఢవిల్లేలా అవసరమైన మొక్కలు నాటాలి. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలి. పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ వైద్యులు, వైద్య సిబ్బంది ఉండాలి. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్త పడాలి' అని రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమీక్షలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరాజు, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్‌హనుమంతరావు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే..

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**

కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ, సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏకంగా ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడు లు చేస్తుంటే రాష్ట్రం లో శాంతిభద్రతలు ఉన్న ట్టా? లేన ట్టా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులపై, ప్ర జాసంఘాలపై, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని విమర్శించారు. శాంతిభద్రతలను కా పాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? అని నిలదీశారు. ఒకవైపు హేట్ స్పీచ్ బిల్ పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజాపాలన అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ గూండా రాజ్యం అమలుచేస్తారా? సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారా? అని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## కేరళలో ఎల్‌డీఎఫ్ ఇక ఇంటికే..

**తిరువల్ల/తిరువనంతపురం, ఏప్రిల్ 04**

రాష్ట్రంలో వామపక్షాల పాలనకు వీడ్కోలు చెప్పాల్సిన సమయం వచ్చేసిందన్నారు. ఎల్‌డీఎఫ్‌ను ఓడించడమే ధ్యేయంగా బీజేపీ కార్యకర్తలు శ్రమిస్తున్నారని చెప్పారు. ఈశాన్యంలోని ఏడు రాష్ట్రాలకు గాను ఆరు రాష్ట్రాలతోపాటు గోవాలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అద్భుతంగా అభివృద్ధి చేశామని తెలిపారు. అదే తరహాలో కేరళలోనూ అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రకటించారు. కేరళలో ప్రగతికి ఎన్నెన్నో అవకాశాలు ఉన్నప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకంజలోనే ఉండిపోయిందని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాలు కేరళను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ ఒక్కసారి కూడా అధికారంలోకి రాకపోయినప్పటికీ ఇక్కడి అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం అందిస్తూనే ఉన్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన నిధుల కంటే ఐదు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ విధానాలతో ప్రధానంగా మహిళలే అత్యధికంగా లబ్ధి పొందారని వెల్లడించారు. కేరళలో ప్రగతికి అవినీతి, మతతత్వం అతిపెద్ద అవరోధాలుగా మారాయన్నారు. అవి తొలగిపోవాలంటే ఎల్‌డీఎఫ్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీకి బీటీమ్ అంటూ ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లు సరస్పరం నిందలు వేసుకుంటున్నాయని చెప్పారు. నిజానికి కేరళలో ఎటీమ్ బీజేపీ మాత్రమేనని స్పష్టంచేశారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల మధ్య రహస్య స్నేహం సాగుతోందన్నారు. అవి రెండు ఒకే నాణేనికి బొమ్మా బొరుసుల్లాంటివని విమర్శించారు. అందుకే ఆ రెండు పక్షాలు బీజేపీని టార్గెట్ చేస్తున్నాయని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అరాచకాలపై దర్యాప్తు జరిపిస్తామని, దోషులను శిక్షిస్తామని ప్రకటించారు. పశ్చిమాసియా యుద్ధంపై కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా నోరు పారేసుకుంటున్నారని ప్రధానమంత్రి ధ్వజమెత్తారు. వారి నోటిదురుసు వల్ల పశ్చిమాసియాలోని భారతీయులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. రాజకీయాలు, ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయని అన్నారు. గల్ఫ్‌లో మన భారతీయుల సంక్షేమం కోసం అన్ని చర్యలూ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ కేరళ రాజధాని తిరువనంతపురంలో శనివారం సాయంత్రం రోడ్ షోలో పాల్గొన్నారు. జనం భారీ ఎత్తున తరలివచ్చారు. వీధులు కిక్కిరిసిపోయాయి. నగరం జనసంద్రాన్ని తలపించింది. మోదీ ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బీజేపీ అభ్యర్థులు పాలుపంచుకున్నారు. ఒకటిన్నర కిలోమీటర్ల మేర సాగిన మో దీ రోడ్ షో అంచనాలకు మించి విజయవంతం కావడంతో బీజేపీలో ఉత్సాహం నెలకొంది.

# మాతృదేవోభవ పితృదేవోభవ బంధాలు అనుబంధాలు

**బోడుప్పల్, ఏప్రిల్ 4 (ప్రజాతీర్పు)**



డాక్టర్. రామచంద్రం బొద్దుల.
సెల్ : 7337427309

మనల్ని నమ్ముకుని మన తల్లిదండ్రులు వున్నారని పిల్లలు గుర్తు పెట్టుకొని వారి జీవితములో ప్రేమను పంచి ఆనంద జ్యోతులు నింపి తమ జన్మ ధన్యమైనదిగా చేసుకోవాలి. మన బంధాలు బలమైనవి దూరము చేసుకోరాదు దూరము చేసుకొని బాధపడిన ఏమి లాభం? సంతానసౌభాగ్యం కోసం ఎన్నో మొక్కులు మొక్కి, అహర్నిశలు కష్టపడి, రక్తమాంసాలు నింపి నవమాసాలు మోసి పురిటి నొప్పులు భరించి చచ్చి బ్రతికి జన్మనిచ్చి,పాలిచ్చి పెంచి, ఎన్నో ఊడిగాలు చేసిన తల్లికి, తప్పటడుగుల నడకనుండి జీవన మార్గాన్ని చూపి బ్రతుకు తెరువును నేర్పి ,దేహము విజ్ఞానము బ్రహ్మోపదేశం ఇచ్చిన తండ్రికి తమ పిల్లలందరిపై సమానమైన ప్రేమ మమకారం ఆప్యాయత ఉంటుందని పిల్లలు గ్రహించాలి. అట్లాగే పిల్లలు తమ తల్లిదండ్రులను భగవంతుడు ప్రేమతో తమకు ఇచ్చిన వరంగా భావించాలి. జన్మ వుంటే ఈ జీవితం ఇలాగే జరగాలని జన్మజన్మల సంబంధమైన అమ్మానాన్నల ఆత్మీయప్రేమబంధాలలో పిల్లలు జీవించాలని తమ తల్లిదండ్రులకు తోడుగా వుండాలని గ్రహించాలి. ఏమిచ్చినా తల్లిదండ్రుల రుణం తీరదు. పిల్లలు తమ తల్లిదండ్రులు కష్టపడి ఇచ్చిన ప్రేమను చేసిన త్యాగాన్ని తత్ఫలితంగా వచ్చిన ఫలాలను ఆస్వాదిస్తూ వారిని చులకన భావముతో చూడరాదు. బ్రతికి వుండగానే వారిని ఆదరించాలి, ప్రేమను పంచాలి, వారి చివరి మజిలీ ఆనందమయం చేయాలి, రుణానుబంధం తీర్చుకోవాలి. తమకు జన్మనిచ్చినది ఆ తల్లిదండ్రులే అని మరవద్దు. మాతృదేవోభవ! పితృదేవోభవ!సర్వేజనాః సుఖినో భవంతు. ఆశలన్ని చచ్చిపోయాక ఆకాశమంత ప్రేమ చూపించి ఆరోగ్యం చెడ్డిపోయాక ఆయుషు మిగిలినా,కష్టకాలం గడచినంక కనికరం చూపిన బ్రతికి వున్నంత కాలం తెలియని విలువ,కోల్పోయాక తెలుసుకున్న వృధా కదా క్షణం బాగుంది అనుకునే లోపు మరో క్షణం కన్నీళ్లు పెట్టిస్తుంది కాల ప్రవాహంలో కాలం పెట్టే పరీక్షలో జీవితంలో ఆకరిపేజి చివరికీ ఎలా ముగుస్తుందో ఎవరికి తెలుసు ఇది తెలియని సమాదానమే నిజమైన జీవితం ఎవ్వరికి అర్థం కాదు. అర్థమైనట్టుగానే ఉంటుంది కానీ సమస్యల బంధాల వలయంలో చిక్కుకోని ఎన్నో కష్టాల కడల కడలిలో నలిగిపోతున్నారు. ప్రేమ రెండు అక్షరాలు జీవితం క్షణికం, జన్మించడం మరణించడం అంతా ఒంటరి, ప్రాణం ఇచ్చేది తీసుకునేది అంత ఆ దైవదీనాలే, మానవ జన్మ స్వార్థంతో ఆశలతో అధికమైన కోరికలతో అల్లుకుపోతుంధి బంధాలు అనుబంధాలు రక్తసంబంధాలు అర్థిక బంధాలతో ముడిపడితే. నాడి నాదని నేననీ నీవని ఏదీ తనది కాదు, తన్నుకుపోయే ఆయుష్షు, ఆరోగ్యం అర్థిక స్థితి జీవన అవసాన దశ ,చివరి గడియలు ,అంతా ఆ భగవంతుని సంకల్పమే, స్మశాన వాటికకు వెంట వచ్చిన వారు కట్టెకాలే వరకు వేచి యుండక బంధువులు భార్య పిల్లలు వెల్లిపోతారు. ప్రేమించు ప్రేమను పంచు, ప్రేమతో బంధాన్ని గెలుచుకో అనుబంధాలను మలచుకో, కోపాన్ని తగ్గించుకొని ప్రేమించి ఆలోచించు అంతా మంచే జరుగుతుంది. ప్రేమలోనే దైవం ఉంది, ప్రేమలోనే మానవత్వం ఉంది. కష్టపడి సంపాదించి దాచిపెట్టిన ధనం పరుల పాలు, అందమైన నీ దేహం అగ్నిపాలు, చివరికి అస్థికలన్నీ గంగపాలు, కొడుకు పెట్టిన తద్దినం కూడు కాకులపాలు, నీతో వచ్చేవి నీవు చేసిన పాప పుణ్యాల ఫలాలే. పసితనంలో అమ్మ చేతి గోరుముద్దలు తిన్నాం కన్నా ఇంకొక ముద్ద తిను అంటూ అమ్మ తినిపించేది నడకల నేర్పేది దేవుడు అమ్మ రూపంలో పంపించి జీవన ప్రేమ బంధాలను పంచాడు ఎన్నో చేసిన అమ్మ పెంచి పెద్ద చేసిన అమ్మానాన్నలు వృద్ధాప్యంలో వారికి ఒక ముద్ద పెట్టడానికి బాధ్యతగా భావించి చూసేవారు కరువైనారు. ప్రతి ఒక్కరికి ఒక్కోసారి ఆత్మీయ స్పర్శ కావాలి ఒక మంచి మాట ఆత్మవిశ్వాసం కోల్పోయి నిరసించిన మనిషిని శీఎనిలబెడుతుంది నిరాశలో ఉన్న కష్టజీవి గుండెల్లో ఆశల దీపం వెలిగిస్తుంది నేనున్నానని ఒక చిన్నమాట నీవల్ల అవుతుంది అని నమ్మకము కాలం గడిచిపోతుంది అనే ఓదార్పు కష్టాలు మరిచిపోయి మళ్ళీ ఉత్సాహం అడుగులు వేస్తాయి జీవితం. మనసు విప్పి ఎలా మాట కలుపుదాం. తీరిక చేసుకొని భుజం తడదాం కష్టాలు కన్నీళ్లు సంతోషాలు పంచుకోగలిగే సాన్నిహిత్యాన్ని అందిద్దాం. కన్నవారి ఆశలను సంతోషంతో నింపేద్దాం. ఆత్మీయ స్పర్శ కావాలి ఒక మంచి ప్రేమ స్పర్శ కావాలి.

**నేనున్నా అంటూ భరోసా ఇచ్చే ఒక మంచి మనసున్న నేస్తం కావాలి.**

**ఎవరికెవరు చివరికెవరు**

పరమాత్మ సంకల్పముతో ప్రాణం పోసుకుని నవరంధ్రపూరితమైన పంచభూతాత్మకమైన దేహముతో ఈ లోకంలో జీవి జన్మించి చివరికి మరణిస్తుంది, వచ్చేటప్పుడు ఏమి తనతో తీసుకు వచ్చింది లేదు పోయేటప్పుడు తీసుకుని పోయేదేమీలేదు . ఇది నిత్యం ఇది సత్యం. జీవాత్మ పురిటిలో పుట్టి మట్టిలో కలిసి పోయేదైనా, ఇల్లు నాదని, ఆస్తిపాస్తులు నావని, ఆశ పడుతుంది. కాని, స్మశానమే తన చివరి మజిలీ అని, ఆస్తిపాస్తులు మనుషులు బంధాలు స్థిరం కావని, గాలిలో కలిసిపోయే ప్రాణం స్థిరం కాదని, ఈ మట్టిబొమ్మ తెలిసికోదు. పుట్టింది పురిటి లోనే పోయేది మట్టిలోన ఈ ఇల్లు సిద్ధం మీకోసం కాదయ్యా ఈ ఇల్లు నీది కాదయ్యా ఉన్న ఆస్తి స్థిరము కాదయ్యా చివరిదాకా ఏది రాదయ్యా గాలిలో కలిసిపోతావే ఓ మట్టి బొమ్మ ఏది నీకు స్థిరం కాదమ్మా క్షణకాలంలో జరిగిపోయే జీవితం ఎప్పుడు ఎలా మారుతుందో ఎవరికి తెలుసు మన వెనుకున్నది ఏది కాదు మనవాళ్ళందరూ ఎక్కడున్నారో ఎవరికి తెలుసు మనసుతో పలకరించే మనసున్న మనుషులు కరువైనారు మనము గన్న మనుషులు మనం గన్నపాపలు మనం కన్న పుత్ర సంతానం కూడా ఎక్కడో దూరాన ఉండి మనం చూస్తున్న, మనని చూస్తారని ఆశపడి తప్పులేదు కానీ ఎవరికి ఏది ప్రాప్తం ఎవరికి తెలుసు అంతా భ్రమ అంతా మాయ ఇదే జీవనమాయ మానవజన్మ స్వార్థం, ఆశలతో అల్లుకుపోతుంది. బంధాలు, అనుబంధాలు, రక్తసంబంధాలు ఆర్థిక బంధాలతో ముడిపడరాదు. నేనని నాదని వాదులాడుట తగదు, ఏదీ తనది కాదు. అనారోగ్యం ఆయుష్షను తన్నుకుపోతుంటే దుర్భరమైన ఆర్థిక స్థితిలో జీవిత అవసాన దశలో చివరి ఘడియల్లో ప్రాణం పోయినంక తన శవయాత్రలో కాటివరకు వెంట వచ్చిన వారు కట్టె కాలేవరకు వేచియుండక భార్యా పిల్లలు బంధువులు వెళ్లిపోతారు. చెడిపోయిన ఆరోగ్యం, చచ్చి పోయిన ఆశలు, మిగిలిన ఆయుష్షుతో వున్నప్పుడు కష్టకాలంలో చూపని కనికరం, మనిషి బ్రతికి వున్నంతకాలం తెలియని విలువ, మనిషిని కోల్పోయాక తెలుసుకొనిన వృథా కదా. ఆకాశమంత ప్రేమ ఏమి ప్రయోజనం! క్షణం బాగుంది అనుకునే లోపు మరోక్షణం కన్నీరు పెట్టిస్తుంది. కాలప్రవాహంలో కాలం పెట్టే పరీక్షలో జీవితపుస్తకములోని చివరి పేజి ఎలా ముగుస్తుందో ఎవరికి తెలుసు! ఇది సమాధానం లేని ప్రశ్న. ఎక్కడో పుట్టి ఒకర్నొకరు పరిచయం లేక పెళ్లి పేరుతో ప్రేమ పెళ్లి జీవితం జీవన ప్రయాణంలో కడదాకా సంసారసాగరం ఈదాలి కాని ఎన్నో సమస్యలతో ,అర్థంలేని అనుమానాలతో అర్థిక ఇబ్బందులతో ,నువ్వా నేనా అనే ఆత్మ అభిమానంతో,ఒకరిని ఒకరు అర్థం చేసుకోక విడిపోతున్నారు, ఇబ్బంధుల పాలు అవుతున్నారు, పిల్లల పెంపకంలో చాల జాగ్రత్తలు తీసుకోని వారి భంగారు భవిష్యతుకై ఎంతో కష్టపడి చదువించి పెద్ద చేసి మరియు వారికి పెళ్లి చేసి ,వారిని విదేశాలకి పంపి ,ఆస్తులు పంచి ,తనకోసం, ఎమి మిగుల్చుకోకా అంతా పిల్లలు చూసుకుంటారని, తోడుగా ఉంటారని, మంచి జీవితం ఇస్తారని ఆశలతో అర్థిక పరమైన ఇబ్బందులతో మరియు ఒంటరి వారవుతున్నారు,ముసలితనంలో పిల్లలు వస్తారని ఆశలతో బ్రతుకుతున్నారు. ఇదేనా జీవితం ,కలల సౌధం,.చివరి దశలో అయినా వస్తారని ఆశ. సమిష్టికుటుంబాలు విడిపోయే,చిన్నకుటుంబాలుగా మారే.తోడులేని ఒంటరి బ్రతుకులుగా మిగిలిపోయే శాంతోషాలన్నీ పెళ్లిల్లు పేరంటాల వరకు,ఆ తర్వాత ఎవరికి వారే పేరుకే కుటుంబాలు . ఎవరికి ఎవరు చివరికి ఎవరు, అంతా భగవంతుని చిద్విలాసం, సృష్టి స్థితి లయ కు మూల కారణం ఆ భగవంతుడే. జన్మకు కారణం బంధం, ఋణానుబంధం, ఋణమున్నంతవరకే ప్రేమలు ఆప్యాయతలు బంధాలు అనురాగాలు ఆ తరువాత అందరిని విడిచి భగవంతుని సన్నిధికి చేరుకోవాల్సిందే. ఒక వయసు దాటాక కష్టాలు ,కన్నీళ్లు సమస్యలతో జీవితం అలవాటవుతుంది. మనసారా నవ్వలేని క్షణాలు పలకరింపు లేని జీవితం, సహనం అలవాటవుతాయి. ప్రతి దానికి సంకోచించే అలవాటు ఎదురవుతుంది. జీవితం వడ్డీచ్చిన విస్తారి ఆకు కాదు.ఈరోజు ఉన్నది రేపు లేదు.అనుకున్నవి అన్నీ జరుగవు కానీ జరిగేది ఎమో తేలియదు.జీవన ప్రయాణం సాగిస్తూ ముందుకు సాగాలి.సంసార సాగరం ను ఈదాలి, మంచిని చెడును చూస్తు జీవితం సాగుతుంధీ.. కలకాలం వుండవులే కస్టాలు ,గెలుపైనా వోటమైనా కొన్నాళ్ళే.పిల్ల పాపలతో ఆయురారోగ్యాల తో కలకాలం శాంతోషంగా వుండాలని,ఆ భగవంతుని చల్లని దీవెనలు మనపై వుండాలని కోరుతున్నాను. సంపాదించిన ఆస్తులన్ని ఇక్కడ సంపాదించినవే చచ్చి పోయిన తరువాత వెంటరావు, ఇల్లు ముంగిలి బంగారం డబ్బు భూమి జాగాలు పొలాలు మొదలగు ఇచ్చి పోవాల్సిందే.బ్రతికినంత కాలము మంచి నడవడితో ఆత్మ తృప్తితో జీవించాలీ. అనుకున్న గమ్యం చేరాలి .ఆత్మ సౌందర్యమ్ తో ఆ భగవంతుని లో ఐక్యం అవ్వాలి ,ముక్తిని పొందాలి . చివరికి మిగిలేధి శ్మశానవాటికలో కట్టెల్లో కాలిన తరువాత మిగిలేధి భూడిధ మాత్రమే ఇల్లు ఇల్లాలు పిల్లలు బంధువులు అందరితో ప్రేమ మమతానురాగల అనుబంధాలు పంచుకొని జీవితం ఫలవంతం చేసుకోవాలి ఎవరిని అర్థికమైనా లెక్కలు వేసుకొని ఎవ్వరిని ఇబ్బంది పెట్టగూడదు.పెళ్లిచేసుకొని సంసారసాగరాన్ని దాటీ పిల్లలను కనీ పెంచి చదువులకోసం భాద్యతలను భరువులను మోసి పిల్లలకు పెళ్లిళ్లు చేసి ,వారిని కన్న ధర్మానికి ఆస్తులను పంచి ఎన్నో పండగలు పబ్బాలు చేసి వయసు దాటి మలి దశకు చేరువాలో మనలను చూసేవారు లేరు.గతమంత గుర్తుకు వచ్చి భాదతో వొంటరి వారమయ్యాము.చివరికీ ఎవరికీ అవసరం లేని వారమయ్యాము.అనాథలమయ్యాము

ఎంథరో మహానుభావులు మరణించే సమయం లో చివరికీ వెంట తీసుకువెళ్లేది ఏమిలేదని నొక్కి మరి అనుభవ పూర్వకంగా చెప్పారు.

# మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 4**




తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆద్వర్యం లో జగిత్యాల వ్యవసాయ మార్కెట్ లో శనివారం మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూలి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందిగా ఉన్నా అన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుంది. జిల్లా లో 46 వేల ఎకరాల్లో, నియోజకవర్గం 14 వేల ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కోరగానే సానుకూలంగా స్పందించి మక్కల కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయటం జరిగింది. కేంద్రం మద్దతు ధర 2400 గా పెట్టినా కేంద్రం మక్కలు కొనుగోలు చేయటం లేదు. మొక్కజొన్న పంట కేంద్రం కొనుగోలు చేయాలి మద్దతు ధర అందజేయాలి. తెలంగాణ మార్క్ ఫెడ్ 10 వేల కోట్ల నష్టాల్లో ఉంది. రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులు ఒకే రకమైన వరి లాంటి పంట కాకుండా ఇతర పంటల సాగుపై మొగ్గు చూపాలి... ఆయిల్ ఫామ్ పంట సాగు తో లాభదాయకం.. టన్ను కి 23 వేల తో రైతుకు లాభం కలుగుతుందని అన్నారు. అంతర్ పంట గా కోకో పిట్ కూడా వేసుకోవచ్చు... ఫామ్ ఆయిల్ పంట సాగు తో ఫామ్ ఆయిల్ ధర నేడు బంగారం లా ఉంది. ప్రపంచ మార్కెట్ లో రూపాయి విలువ తగ్గింది. మన దేశంలో 1 లక్ష కోట్ల ఆయిల్ దిగుమతులు జరుగుతున్నాయి. రైతులు దేశానికి వెన్నెముక... ఇతర పంటల సాగు పై రైతులు ఆలోచన చేయాలని,దేశం పై దిగుమతుల భారం తగ్గించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఏ ఎం సి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి మార్కెటింగ్ ఏ డి ప్రకాష్ భాస్కర్ మార్క్ ఫెడ్ డి ఎంహబిబ్ ఎమ్మెర్వో రామ్మోహన్ చావీజ వైస్ చైర్మన్ సయ్యద్ అఖిల్, చిక్కులభూమయ్య ,మహేశ్వర్ రావు, బాలే శంకర్, సురేందర్ నాయక్,ఏ ఎం సి డైరెక్టర్ లు,కౌన్సిలర్ లు,సర్పంచులు, నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ

**కోహెడ, ఏప్రిల్ 4 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మహనీయుల జయంతి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ గా బందెల బాలకిషన్ వైస్ చైర్మన్ గా వేల్పుల శ్రీనివాస్ కార్యదర్శిగా గజ్జెల ప్రవీణ్ కోశాధికారిగా కొంకటి జితేందర్ కార్యవర్గ సభ్యులుగా బందెల రాజమౌళి, వేల్పుల వెంకటస్వామి తలారి నర్సయ్య ఆరే జగదీష్ వేల్పుల మహేష్ బాబు, మంద వంశీ, వేల్పుల నరేష్ బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భావజాలాన్ని ప్రేరణగా తీసుకుని వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అంబేద్కర్ సిద్ధాంతం ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు. మహనీయుల జయంతి కార్యక్రమాలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# 64వ డివిజన్ కార్పొరేటర్ అజయ్ శ్రీజకు రంగనేని అపార్ట్మెంట్ వాసుల సన్మానం

**కరీంనగర్, ఏప్రిల్ 4 (ప్రజాతీర్పు)**

నగరంలోని 64వ డివిజన్ కార్పొరేటర్ అజయ్ శ్రీజ ను రంగనేని అపార్ట్మెంట్ వాసులు ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్పొరేటర్ చూపుతున్న చురుకుదనం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ నివాసితులు మాట్లాడుతూ, కాలువలు, రహదారులు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధిలో కార్పొరేటర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేటర్ అజయ్ శ్రీజ మాట్లాడుతూ, తనపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత శ్రద్ధతో ప్రజా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.



# ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం.. జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 04**

వేములవాడ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో... నిర్వహించిన "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక పరుగును వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... లోక రక్షణ కోసం ఏసుక్రీస్తు చేసిన త్యాగం అమోఘమని, ఆయన చూపిన శాంతి, ప్రేమ, కరుణ మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు. క్రైస్తవ సోదరులు సేవా దృక్పథంతో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జీవన్ కుమార్, మండల అధ్యక్షుడు పసుల ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి గెంట్యాల ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏసుక్రీస్తు త్యాగాన్ని స్మరిస్తూ, క్రైస్తవ విశ్వాసాన్ని చాటిచెప్పేలా నిర్వహించిన ఈ రన్ లో యువత, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్న వారు భక్తి కీర్తనలు పాడుతూ, ప్రార్థనలు చేస్తూ ముందుకు సాగారు. శాంతి మరియు సోదరభావాన్ని చాటిచెప్పే ప్లకార్డులతో ప్రజల్లో అవగాహన కల్పించారు.?క్రిస్టియన్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పసుల ప్రసాద్ మాట్లాడుతూ....ప్రతి ఏటా గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు సిలువ త్యాగాన్ని స్మరిస్తూ, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనికి సహకరించిన మున్సిపల్ చైర్మన్ కు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ చర్చిల పాస్టర్లు, క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు, విశ్వాసులు మరియు పట్టణ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అలరించిన వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజా తీర్పు)**




శిల్పారామం మాదా పూర్ లో వారాంతపు సాం స్కృతిక కార్య క్రమాలలో భాగంగా శనివారం ఎస్ వి జి కళావర్షిణి డాన్స్ ఇన్స్టిట్యూట్ నాట్య గురువు శ్రీమతి సంధ్య రాణి కోసూరు శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. పుష్పాంజలి, అలరిపు, గణేశా కౌతం, శారద శ్యామా శ్యామలే, దశావతారం, అష్ట లక్ష్మి, శ్యామలే మీనాక్షి, నటేశ కౌతం, సతులారా చూడరు, కృష్ణ తిల్లాన, బృందావన తిల్లాన అంశాలను కళాకారులూ పావని, జ్యోతి స్వరూప్, హవీష్, కళ్యాణి, శిరీష, కౌటిల్య, నిర్విజ్ఞా, అనిష్క, చారిత్రిక, హంసిక, జోషిత, పర్ణిక, శ్రీహంసిని , తరుణీ, కార్తీక, ఆద్య, ప్రణవి, రుత్విక, శ్రీనిక, ఖుషి, ఇషితా, రోజా, లిఖిత, అద్వైత, అభిజ్ఞ, మనస్విని, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువర్యులు ప్రొఫెసర్ శ్రీ రుద్రవరం సుధాకర్ గారు మరియు డాక్టర్ రత్నశ్రీ ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టీడీపీ డిమాండ్

- దళారుల పాలవుతున్న రైతుల కష్టం..?
- ఆర్డీవోకు వినతి పత్రం అందించిన టిడిపి నేతలు
- టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్

**సూర్యాపేట, ఏప్రిల్ 04 ( ప్రజాతీర్పు)**



రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటకు గిటుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ సూపర్డెంట్ సురేందర్ రెడ్డికి అందించిన అనంతరం వారు మాట్లాడుతూ యాసంగి కోతలు ప్రారంభమై 20 నుంచి 40% వరకు వరి కోతలు కోయడం అయిపోయాయని,అయినప్పటికీ ఇప్పటివరకు కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇదే అదునుగా భావించి మధ్య దళారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని,మద్దతు ధర వెంటనే అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ ,పార్టీ సీనియర్ నాయకులు ఎం వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు పరిష్కారం లేని గ్రామ సభలు ఎందుకు...?

**జిల్లా తొలి జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్...**

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 4**



జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులతో కలిసి మీడియా సమావేశంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ.... మొన్న జరిగినటువంటి గ్రామసభలు మరియు వార్డు సభలు ఎందుకోసం ఎవరి కోసం జరిపినట్టు అని ప్రశ్నించారు. గతంలో ప్రజాపాలన పేరు మీద దరఖాస్తులు తీసుకొని ఒక్కదాని కూడా సమస్యకు పరిష్కారం దొరికిందా అని అన్నారు. గ్రామసభలు వార్డు సభలో ప్రభుత్వం ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలి కానీ ఏదో నామమాత్రంగా సభలు నిర్వహించారని అన్నారు.

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం ఏ ఒక్క హామీ అయినా అమలు అయిందా అని అన్నారు. లి బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పెన్షన్లు రుణమాఫీ రైతుబంధు కళ్యాణ లక్ష్మి మొన్న జరిగిన గ్రామసభల్లో చెప్తున్నారు.
- ఇచ్చిన హామీలు వందరోజులు అమలు చేస్తా అన్నావ్ కానీ ఇంతవరకు ఒక్కటి కూడా అమలు కాలేదు అని అన్నారు.
- గ్రామ సభలు పెట్టడానికి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వెనుకడుగు వేస్తున్నారని ఎందుకంటే ఒక హామీ కూడా అమలు చేయలేదు ప్రజలకు ఏమి జవాబు చెప్పాలని.
- మార్పు మార్పు అని రేవంత్ రెడ్డి గెలిపిస్తే తెలంగాణలో ఏం మార్పు వచ్చిందని అన్నారు
- ఎంతమంది ఆడబిడ్డలకు మహా లక్ష్మీ పతకం కింద రూ. 2500 మరియు కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారంతో పాటు లక్ష రూపాయలు చెక్కు ఇచ్చారు అని అన్నారు.
- విద్య భరోసా కింద ఐదు లక్షల పథకం జగిత్యాల నియోజకవర్గం లో ఎంత మంది విద్యార్థులకు అమలైందని అన్నారు
- జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరూ కేసీఆర్ గారు కావాలని ఎమ్మెల్యే నీ గెలిపించుకుంటే గెలిచిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి కావాలని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు అని అన్నారు.
- ప్రభుత్వం ప్రజలకు జవాబుదారితనంగా ఉన్నప్పుడే సభలు నిర్వహించాలని అర్జీలు పెట్టుకుంటే సమస్యకు పరిష్కారం దొరికే విధంగా ఉండాలని అన్నారు.
- వార్డు సభలు గ్రామసభలు గందరగోళంగా ఉన్నాయని అన్నారు.
- కెసిఆర్ గారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీని తిట్టడం తప్ప ఈ రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదు అని అన్నారు.
- రేవంత్ రెడ్డి కేరళలో ఎన్నికల ప్రచారం చేస్తూ తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాడని చెప్తున్నాడు తెలంగాణలోని కొడంగల్ నియోజకవర్గానికి వచ్చి ఆరు గ్యారంటీలు అమలు చేశాం అని చెప్పు దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీకోడుతున్నారని ప్రజలలో అతి తక్కువ కాలంలో వ్యతిరేకత సాధించుకున్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.
- గ్రామసభలో వార్డ్ సభల పేరిట కొత్త నాటకం తెరలైపోయారు తప్ప దానివల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వ ధనం వృధా అవుతుంది అని అన్నారు.
- మోసపూరిత మాటలకు ప్రజలు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు.
- వార్డు సభల పేరిట ప్రజల దృష్టి మళ్లించి డైవర్షన్ పాలిటిక్స్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.
- కొట్లాడి సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాలు కేసీఆర్ గారు బంగారు తెలంగాణ చేస్తే తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని అన్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు అయ్యాయి అని గ్రామసభలో వార్డు సభలో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటది అని అన్నారు.
- కెసిఆర్ గారి నాయకత్వంలో ప్రజల గొంతుకై ప్రభుత్వాన్ని ఎల్లవేళలా ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్ హరీష్ మాజీ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి జగిత్యాల రూరల్ మరియు అర్బన్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ దీ=హా నాయకులు గంగారం హరీష్ గంగారెడ్డి గంగాధర్ అనురాధ బొల్లారాపు కళ్యాణి నవీన్ ఆరుముల్ల మానస శివకుమార్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 ప్రజా తీర్పు**

?మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేటలో శనివారం వాటర్ వర్క్స్ అధికారులు, స్థానికులతో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలు, కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, ఉన్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిలిచిపోకుండా కాల్వల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనుల నాణ్యతలో రాజీ పడకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని కోరారు. అధికారుల సమన్వయంతో బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీఎం హరి శంకర్, డీజీఎం నరేందర్, నాయుడు, షాలీం, సూపర్వైజర్లు, బస్తీ వాసులు హరి, ఈశ్వర్, రాజు ముదిరాజ్, శ్రీను, యాదయ్య, కృష్ణ, అశోక్, నాగేష్, లక్ష్మణ్, సూర్య కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం

- దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 4**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అమానుషమైన చర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మాజీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంత ధోరణికి నిదర్శనంగా కనిపిస్తోందన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి తన గుండా రాజ్యాన్ని నడిపిస్తున్నాడని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం బాధాకరమన్నారు. డిసిసి అధ్యక్షురాలి హోదాలో ఉండి కూడా కాంగ్రెస్ నాయకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడడం ఆంక్షారెడ్డి కి తగదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రేవంత్ రెడ్డి ఇలా ప్రతిపక్ష ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల పైకి కార్యకర్తలను ఉసిగొల్పడం ఆయన గుండా గిరికి నిదర్శనం అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రజా ఉద్యమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



# ఘనంగా కౌన్సిలర్ పుట్టినరోజు వేడుకలు

**సిద్దిపేట్ హుస్నాబాద్, ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ జన జాగృతి కార్యాలయంలో శనివారం కౌన్సిలర్ వరప్రసాద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు మాట్లాడుతూ... వరప్రసాద్ చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి ఎదిగాడని అన్నారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలలో, కుల సంఘాలలో చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. పాత్రికేయుడుగా దశాబ్ద కాలం విశిష్టమైన సేవలు అందించారని కొనియాడారు. ఇటీవల హుస్నాబాద్ కౌన్సిలర్ గా మంచి మెజార్టీతో ప్రజలకు మరింత సేవ చేస్తున్నారని అభినందించారు. జీవితంలో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి కళా సమితి అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్, సీనియర్ పాత్రికేయులు పెద్ది రవీందర్, కనుకుంట్ల శ్రీనివాస్, చెరుకు సతీష్, అధ్యాపకులు కోతి యాదగిరి, అర్షం జనార్ధన్ లు పాల్గొన్నారు.



# వేములవాడ రాజన్న ఆలయంలో ఫైర్ సేఫ్టీ డ్రిల్ - అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

**(కవ్వాల సురేందర్, ప్రజా తీర్పు, వేములవాడ) ఏప్రిల్ 04**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో తెలంగాణ ప్రభుత్వము చేపట్టిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 2026" లో భాగంగా 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కింద శనివారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రజారక్షణ (ఫైర్) శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఫైర్ స్టేషన్ సిబ్బంది నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఫైర్ సేఫ్టీ డ్రిల్ ద్వారా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, అగ్నిప్రమాదాలను ఎలా నివారించాలి అనే విషయాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (స్రాఫీ) సిబ్బందికి అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగ విధానం వంటి అంశాలను వివరించారు. ఫైర్ సిబ్బంది ఎస్పీఎఫ్ సిబ్బందితో కలిసి ప్రాక్టికల్‌గా ఫైర్ సేఫ్టీ పరికరాల వినియోగంపై ప్రదర్శన నిర్వహించారు. దేవస్థానానికి వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు

# జీవన్ రెడ్డి వ్యాఖ్యలు సమంజసం కావు - జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సత్తు మల్లేష్

**( శరత్ రావు, ప్రజాతీర్పు కరీంనగర్) ఏప్రిల్ 4**



సీనియర్ నేత జీవన్ రెడ్డి పై ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సత్తు మల్లేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన రాజీనామా చేయడం పూర్తిగా వారి వ్యక్తిగత నిర్ణయం అని అన్నారు. పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు ఇతర నాయకులు ఆయనతో చర్చలు జరిపినప్పటికీ, ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోలేదని తెలిపారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు సమంజసం కావని సత్తు మల్లేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి ప్రజల ముందుకు వచ్చేటప్పుడు మరింత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు.

# సురక్షిత సమాజంకోసం - సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి: ప్రభుత్వ విప్

- ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం.
- నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం.

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 04**



సమాజ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,ఒక్క సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి 24 కెమెరాలు ఏర్పాటు చేసిన మార్గం గోపిని జిల్లా ఎస్పీ, ప్రభుత్వ విప్ అభినందించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.... గతంతో పోల్చితే ప్రస్తుతం పోలీసింగ్‌లో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీసు శాఖ నేరాల నియంత్రణలో ముందుకు సాగుతోందన్నారు.నేరాలను ముందుగానే నివారించడంతో పాటు,కేసుల చేదనలో కూడా సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయన్నారు.ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడమే కాకుండా, జరిగిన ఘటనలపై వేగంగా దర్యాప్తు చేయడంలో కూడా ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రజల సహకారంతో ప్రతి గ్రామం, ప్రతి వీధిలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగితే సమాజం మరింత సురక్షితంగా మారుతుందని అన్నారు. మండల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ స్టాండ్‌ను ప్రారంభించారు. ఈబస్ స్టాండ్ ప్రారంభంతో మండలం లోని ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగు పడనున్నాయని, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు సురక్షితంగా ప్రయాణం చేసేందుకు పోలీస్ శాఖ సమర్థవంతమైన రక్షణా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్, సి.ఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్,ఎస్.ఐలు మోతిలాల్, రమేష్,సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ అభిలాష్,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# జిల్లాలో పర్యటించిన స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్

**నిర్మల్ ఏప్రిల్ 4 (ప్రజాతీర్పు )**

స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్ శనివారం జిల్లాలో పర్యటించారు. ముందుగా మామడ మండలంలోని జగదాంబ తండాలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, పిల్లలతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. పిల్లలకు సరైన సమయంలో పోషకాహారం అందించాలని సూచించారు. అనంతరం ఆమె, కొండాపూర్ లోని బాలసధనం (చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్) ను సందర్శించి, అక్కడ వసతి పొందుతున్న పిల్లలతో మాట్లాడారు. పిల్లలను సక్రమంగా చూసుకోవాలని, వారికి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, సీడబ్ల్యూసీ మెంబర్ శ్రీలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి మురళి, బాలసదనము సూపరిండెంట్ వైష్ణవి , సూపర్వైజర్ రజిని, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**సిద్దిపేట్ హుస్నాబాద్, ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి వారి సేవలను కొనియాడారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ... అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా, అనేక సార్లు కేంద్ర మంత్రిగా వ్యవహరించి పేద బలహీన వర్గాలకు విద్యను అందించేందుకు అనేక రకాలుగా కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ ఈ. అనిత మాట్లాడుతూ... బాబూ జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర మరియు ఆయన చేసిన పనులను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా నైనా దేవి, డాక్టర్ వడ్నాల చంద్రమౌళి, జి విజయ, డాక్టర్ సబీఫ్ ఫాతిమా, బి సుధా మాధురి, కుమారస్వామి, కే రాజ్యలక్ష్మి, వి శ్రీనివాస్, సిహెచ్ రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వేషధరణ చిత్రపటాన్ని అందజేసిన స్కూల్ యజమాన్యం

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్04**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ చిన్న కుమారుడు గణతంత్ర దినోత్సవ వేడుకలలో.. అంబేద్కర్ వేషధారణలో ప్రతిభను చూపించడం జరిగింది.. శంషాబాద్ మండల కేంద్రంలోని పెద్ద గోల్కొండ లో శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ లో సృజన్ తేజ్ ఎల్ కే జీ చదువుతున్నాడు అదే క్రమంలో.. జనవరిలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో.. అంబేద్కర్ వేషధారణలో పాల్గొని అందర్నీ ఆకర్షించినందుకు.. పెద్ద గోల్కొండ శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ యజమాన్యం.. చేతుల మీదుగా చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది.. ఈ సందర్భంగా జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... మొట్టమొదటిగా పిల్లలని వాళ్ళ ప్రతిభను గుర్తించి అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు అంతే కాకుండా ప్రతి ఫెస్టివల్ వచ్చినప్పుడు ఏదో ఒక రూపంలో తల్లిదండ్రులు వేషధారణలో స్కూల్ కి పంపినట్లయితే స్కూల్ కి మంచి పేరు వస్తుందని అలాగే తల్లిదండ్రులకి మంచి గుర్తింపు ఉంటుందని తెలియజేశారు వాటితో పాటు విద్యార్థిని విద్యార్థులకు క్రీడలలో ప్రోత్సహించాలని అన్ని రంగాలలో పిల్లలు ఎదిగే విధంగా ప్రతి తల్లిదండ్రులు కృషి చేయాలని ముఖ్యంగా. స్కూల్ నుండి ఇంటికి వచ్చిన అనంతరం పిల్లలకు ఫోన్ ఇవ్వకుండా దగ్గరుండి వాళ్లకు కావాల్సినవి నేర్పించినట్లయితే స్కూల్లోనే ఉత్తమ విద్యార్థులుగా రాణిస్తారని ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ పేర్కొన్నారు.



# కల్వకోల్ గ్రామంలో పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

**(వై యాదగిరి, ప్రజాతీర్పు, మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 04**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ మాట్లాడుతూ...ఇందిరమ్మ పెండింగ్ ఇండ్లను మండల్ హౌసింగ్ ఏఈ విలేజ్ కార్యదర్శి తో కలిసి పరిశీలించిన గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లబ్ధిదారులు తొందరగా ఇండ్లు పూర్తి చేసుకొని బిల్లు తీసుకోవాలని చెప్పారు ఈ విషయంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్ పెండింగ్లో ఉన్న బిల్లు తొందరగా శాంక్షన్ అయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు ఈ విషయంలో ఆయనతో ప్రత్యేకంగా పెండింగ్లో ఉన్న ఇండ్లను కట్టి ఇచ్చే విధంగా ఇండ్లను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విలేజ్ కార్యదర్శి శ్రీనివాస్ లబ్ధిదారులు ఆశ పల్లి ప్రదీప్ పెంజల్ రా శంకరమ్మ కొండని సత్తయ్య ఈ కుటుంబాల ఇండ్లను పరిశీలించడం జరిగింది బక్కని అశోక్ కొండని రవి కొందని చందు పాల్గొన్నారు.




# ఆర్థిక సహాయం...అందజేత...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 4.**

జగిత్యాల జిల్లా విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన పవర్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో గంగాధర మండలం కాచిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గీకురు అంజయ్య (42) తీవ్ర అనారోగ్యంతో, గత నాలుగు సంవత్సరాలుగా మంచానికే పరిమితం కావడంతో శనివారం రోజున వారి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇందుకు సహకరించిన ఆర్గనైజేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వాహనదారుల భద్రత కోసమే అరైవ్ అలైవ్

**హుస్నాబాద్ సీ.ఐ. శ్రీను**

**హుస్నాబాద్ ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు )**



వాహనదారులు తమ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ సీఐ శ్రీను అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో శనివారం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీ.ఐ. శ్రీను మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. వాహనదారులు అతివేగాన్ని నియంత్రించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

**సిద్దిపేట సురక్ష నేత్ర**

గ్రామాల్లో మరియు పట్టణాల్లో నేరాల నియంత్రణ కోసం సీపీ రశ్మీ పెరుమాళ్ ప్రారంభించిన 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సి.సి.టి.వి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మూడవ కన్నుగా భావించే ఈ కెమెరాలు శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

**సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర:**

నిరుద్యోగ యువత కోసం సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మెగా జాబ్ మేళా'ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం సిద్దిపేట పోలీస్ అధికారిక సోషల్ మీడియాలో లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈ 'ఉద్యోగ మిత్ర' కార్యక్రమం ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఎస్ ఐ లక్ష్మ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ట్రాఫిక్ ఎస్ ఐ వెంకటేశ్వర్ రెడ్డి , పోలీసు సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

# నేడే బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతోత్సవ వేడుకాలు

**ఎండి హమీద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి,,**

**(నగేష్, ప్రజా తీర్పు, సిద్దిపేట) ఏప్రిల్ 04**



డా. పూజ్య బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతోత్సవ వేడుక ఆదివారం రోజున ఉదయం 10-00 గంటలకు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా సిద్దిపేట జిల్లా నందు జిల్లా కలెక్టర్ వారి ఆధ్వవర్యములో ఘనంగా నిర్వహించబడును. కావున, జిల్లాలోని వివిద శాఖల ఉన్నతాధికారులు, దళిత సంఘాల నాయకులు అన్నీ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని డా. పూజ్య బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో సత్కరించి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరనైనది. ఎండి హమీద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి (ఫీూజ)

# మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం సర్వసభ్య సమావేశం



**(వై యాదగిరి, ప్రజాతీర్పు, మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 04**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రం గడికోట ప్రాంగణంలో మహేశ్వరం వ్యాపార సముదాయాల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో...వ్యాపార.సముదాయ సంఘాల భవిష్యత్తు కార్యాచరణ. సభ్యత్వ నమోదు రుసుము 1100 రూపాయలు. ప్రతి నెల అనుబంధ సంఘముల సమావేశాలు .రెండు నెలలకు ఒకసారి నాలుగో శనివారం రోజున మహేశ్వరం వ్యాపార సముదాల సంఘం సర్వసభ్య సమావేశం. నూతన దుకాణములు ఏర్పాటు. అనుబంధ సంఘాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ. పై విషయాలపై సంఘములో చర్చించి తీర్మానించడం అయినది. మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం. ఉపాధ్యక్షులు మొలగాని మహేష్. జేల్లెల శివకుమార్. కోశాధికారి గాజుల శ్రీనివాస్. ప్రచార కార్యదర్శి షేక్ హాజీ బాబా. మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ పాండురంగయ్య. ఫుట్వేర్ యూనియన్ అధ్యక్షులు దానప్ప నరసింహ. బైక్ మెకానిక్ అండ్ ఆటోమొబైల్స్ యూనియన్ అధ్యక్షులు మంకాల రామచంద్రయ్య. బ్యాంగిల్ స్టోర్ అండ్ లేడీస్ కార్నర్ యూనియన్ అధ్యక్షులు గాజుల నాగరాజు. ఫుడ్ యూనియన్ అధ్యక్షులు షేక్ అలీ. మటన్ అండ్ చికెన్ యూనియన్ అధ్యక్షులు టి0గిరికారి రవి. టైర్ పంచర్ షాప్స్ యూనియన్ అధ్యక్షులు గాండ్ల శేఖర్. స్టీల్ ప్లాస్టిక్ అండ్ స్టేషనరీ యూనియన్ అధ్యక్షులు దుమ్మే తిరుమలేష్. వివిధ సంఘాల సభ్యులు చెప్పి శెట్టి సేవాక్ . చెప్పి చెట్టి శ్రీశైలం. మొహమ్మద్ ఖదీర్. సయ్యద్ హాఫీజ్ బీన్ ఇబ్రహీం. గోవర్ధన్ చారి. కౌకుంట్ల శ్రీనివాస్. వెల్డింగ్ కృష్ణ. ఆనంద్ ప్రభాకర్. భీమనపల్లి రాజేష్. సయ్యద్ నుస్రత్ అలీ. ఏర్పుల నరేష్. దానప్ప గారి ప్రవీణ్. బొమ్మనమైన శ్రీకాంత్. బంగారుగళ్ల అరుణ్. సునీల్ మార్వాడి. రఘురాం మార్వాడి. షేక్ సయీద్. అనిల్ మార్వాడి. పాల్గొన్నారు

# గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడి అమానుషం

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**సిద్దిపేట్ హుస్నాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా తీర్పు)**




సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేసీఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అమానుషమైన చర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మాజీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ల ధ్వంసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంత ధోరణికి నిదర్శనంగా కనిపిస్తోందన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి తన గుండా రాజ్యాన్ని నడిపిస్తున్నాడని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం బాధాకరమన్నారు. డిసిసి అధ్యక్షురాలి హోదాలో ఉండి కూడా కాంగ్రెస్ నాయకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడడం ఆంక్ష రెడ్డి కి తగదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రేవంత్ రెడ్డి ఇలా ప్రతిపక్ష ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల పైకి కార్యకర్తలను ఉసిగొల్పడం ఆయన గుండా గిరికి నిదర్శనం అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రజా ఉద్యమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ఘనంగా సిఎస్ఐ చర్చ్ లో గుడ్ ఫ్రైడే వేడుకలు

**(నగేష్, ప్రజాతీర్పు, సిద్దిపేట ) ఏప్రిల్ 04**



సిద్దిపేట సిఎస్ఐ చర్చ్ లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా రెండవ రోజున ఏసు కొరకు పరుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా క్రైస్తవులు చేపట్టిన ఈ పరుగు సీఎస్ఐ చర్చి కాంపౌండ్ నుండి మొదలై నర్సాపూర్ చౌరస్తా, బ్లాక్ ఆఫీస్ చౌరస్తా, ఇక్బాల్ మినార్, ముస్తాబాద్ చౌరస్తా ల మీదుగా కొనసాగి తిరిగి సిఎస్ఐ చర్చి వద్ద ముగిసింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యానందంతో కలిసి సీఎస్ఐ చర్చి పాస్టర్ ఆంథోనీ మాట్లాడారు. సిలువ వేయబడిన ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే రోజున మరణించి తిరిగి మూడవ రోజున ప్రాణం పోసుకుంటారని తెలిపారు. అందుకే గుడ్ ఫ్రైడే వేడుకలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తామన్నారు. కుల మత ప్రాంతా వర్గ వర్ణ భేదాలు లేకుండా ఏసుక్రీస్తును స్మరిస్తూ దేవుని రాకకొరకు భక్తి శ్రద్ధలతో ప్రభు రాకనుస్వాగతిస్తాం. ఆదేవుణ్ణి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో చర్చి సంఘ సభ్యులు భక్తులు పాలుగోన్నారు.

# తెలంగాణ గడ్డపై మరో రాజకీయ పార్టీ కప్పటి పాండురంగారెడ్డి

## శంకర్ పల్లిలో ఘనంగా రాజకీయ పార్టీ ఆవిర్భావ ప్రకటన పోస్టర్ విడుదల.

**(వై యాదగిరి, ప్రజాతీర్పు, మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 04**



తెలంగాణ గడ్డపై మరో రాజకీయ ఉద్యమానికి నాంది పలుకుతూ, ఈనెల 25న ప్రకటించనున్న కొత్త రాజకీయ పార్టీ ఏర్పాట్లపై శంకర్ పల్లి మండల కేంద్రంలో భారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. కొలాన్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కె.శివశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ ఆవిర్భావ ప్రకటన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**తెలంగాణ ఆశయాల ప్రతిరూపం – నూతన పార్టీ**

సమావేశం అనంతరం కప్పాటి పాండురంగా రెడ్డి, రామిడి వెంకట్ రెడ్డి సంయుక్తంగా విలేఖరులతో మాట్లాడారు. తెలంగాణలోని సబ్బండ వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా, తెలంగాణ అస్తిత్వంతో ఈ పార్టీ పురుడుపోసుకోబోతోంది. తెలంగాణ ప్రజా గొంతుక కవితక్క నాయకత్వంలో ఈ పార్టీ ప్రజల మద్దతుతో తిరుగులేని శక్తిగా ఎదగడం ఖాయం అనీ దీవ వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వంతో ప్రతిపక్ష పార్టీలు కుమ్మక్కయ్యాయని, ప్రస్తుతం ఈ ప్రభుత్వంపై కవితక్క మాత్రమే ఒంటరి పోరాటం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ?మహిళల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు ?ఇది కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని, ఇదొక మార్పు, ఒక గొప్ప ఉద్యమమని నాయకులు అభివర్ణించారు. ?”ఇన్నాళ్లు 'అవకాశం ఇవ్వలేదు' అని బాధపడిన రోజులు పోయాయి, ఇకపై 'అవకాశం తీసుకుంటాం' అని గర్జించే సమయం వచ్చింది. ఇంటి బాధ్యతలను మోసే ఆడబిడ్డ రాష్ట్రాన్ని కూడా అదే నిబద్ధతతో నడిపించగలదు. ఒక ఆడబిడ్డ ముందుకు వస్తే ఒక కుటుంబం మారుతుంది, వేలాది మంది ఆడబిడ్డలు కదిలితే రాష్ట్రం మారుతుంది. ఇది మహిళల కోసం, మహిళల చేతుల్లో మొదలవుతున్న నూతన రాజకీయపార్టీ. ??ఈనెల 25వ తేదీన మేడ్చల్, మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్ లో జరిగే నూతన రాజకీయ పార్టీ ప్రకటన సభను విజయవంతం చేయాలని వారు కోరారు. తెలంగాణ యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కవితక్క నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు.

**పాల్గొన్న నాయకులు:**

ఈ కార్యక్రమంలో జి.ప్రశాంత్ గౌడ్, సయ్యద్ ఇల్యాస్, నరేష్ గౌడ్, అనుదీప్ రెడ్డి, శ్రీకాంత్, కిషోర్, భాస్కర్ రెడ్డి, మణిదీప్, మనీ, చింటూ, ఎత్తరి గణేష్, గౌతమ్ రెడ్డి, వంశీ, గిరి, శెట్టి రాజు, రాయగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

# హెల్త్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- ఈట్ రైట్, ఎయిడ్స్ పై అవగాహన, యోగ, సేవ్ మదర్స్ డే లాంటిలి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలి
- 06-04-2026 నుండి 11-04-2026 వరకు వారం రోజులపాటు హెల్త్ వీక్ కార్యక్రమంలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్, ఏప్రిల్04 ( ప్రజా తీర్పు ):**

హెల్త్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 06 నుండి 11 వరకు వారం రోజులపాటు హెల్త్ వీక్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. హెల్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా జిల్లా, గ్రామీణ స్థాయిలో ప్రజలందరి భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించవచ్చు అని, మహిళలు చిన్న పిల్లల అనారోగ్య సమస్యలపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. వివిధ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేసినవారిని తిరిగి చికిత్సను అందించాలన్నారు. ఎయిడ్స్, క్యాన్సర్, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, సి సెక్షన్, ఎనీమియా , మత్తు పదార్థాల నిర్మూలన,లాంటి అనేక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆరు రోజుల హెల్త్ వి కార్యక్రమాలకు నోడల్ ఆఫీసర్లను నియమించాలన్నారు. ఈట్ రైట్, ఎయిడ్స్ పై అవగాహన, యోగ సేవ్ మదర్స్ డే,లాంటి కార్యక్రమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఈ ఆరు రోజుల కార్యక్రమంలో అధికారులు, మహిళలు, ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు, అందరిని భాగస్వామ్యం చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆరవ తారీకు సోమవారం రోజున ఈట్ రైట్ వాక్ ను పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ వాక్ మున్సిపల్ కార్యాలయం నుంచి రాందాస్ చౌరస్తా వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, డిసిహెచ్ శివదయాల్, జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రసన్నకుమార్, డ్రగ్స్ నియంత్రణ అధికారి చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.



# లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

- ఫీజు రీయంబర్స్మెంట్ పై హైకోర్టు తీర్పు బాధాకరం
- ఆవేదన వ్యక్తం చేసిన బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు

**సూర్యాపేట ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**

ఫీజు రియంబర్సుమెంటు పై హైకోర్టు తీర్పు బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ... యుగంధర్ రామకృష్ణ లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఫీజుల రియంబర్స్మెంట్ పథకానికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పురావడం ఎంతో ఆవేదనకు గురిచేసిందని బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని హైకోర్టు లో ప్రభుత్వ తరపున సరైన వాదనలు వినిపించకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని అందువల్ల ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి సుప్రీంకోర్టులో అప్పీలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల నుంచి నేరుగా ఫీజులు వసూలు చేయొద్దని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని 2008 నుంచి అమల్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వ ఫీజులు చెల్లిస్తూ వస్తుందని కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల బడ్జెట్లో నిధులు విడుదలలో జాప్యం చేయడం వల్ల తీవ్ర ఇక్కట్ల పాలైన కాలేజీ యాజమాన్యాలు అనేక సందర్భాల్లో సమ్మెకు దిగుతామని హెచ్చరించి కాలేజీలు బంద్ చేసి తమ నిరసన తెలియజేస్తే దశల వారీగా ఫీజులు చెల్లిస్తామని ప్రభుత్వం మాట ఇచ్చి బడ్జెట్లో నిధులు విడుదల చేయకుండా మాట తప్పిందని అందువల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.అయితే కాలేజీ యజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులు పెట్టవద్దని రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల కు సహకరిస్తారని అందువల్ల విద్యార్థులను ఇబ్బందులు పెట్టకుండా కాలేజీ యాజమాన్యాలలు సంయమనంతో వ్యవహరించాలని విద్యా హక్కులను పరిరక్షించేందుకు రాష్ట్రంలోని బీసీ ఉద్యమ బాధ్యులతో త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యం

పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్.,

**సిద్దిపేట ఏప్రిల్ 4 (ప్రజాతీర్పు)**



. సిద్దిపేట పోలీసు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు “ఆన్‌సైట్ ఫైర్ (ఆన్ –సైట్ ఫైర్ / డోరస్టెప్ ఫైర్ )” విధానాన్ని అమలు చేస్తోందని బాధితులు హత్య ప్రయత్నం ,అత్యాచార ప్రయత్నం ,దోపిడీ చోరీ, మహిళలు చిన్నారులపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఫైర్ నమోదు చేస్తారు. సంఘటన స్థలంలోనే ఫైర్ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందిని ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని, ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని ‘ఆన్‌సైట్ ఫైర్ ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయం. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని, సిద్దిపేట పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై దాడి

ఆగ్రహం వ్యక్తం చేసిన కాసాని పద్మ

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్ ఏప్రిల్, 4 ( ప్రజా తీర్పు )**



ప్రతిపక్ష బీఆర్ఎస్ నేత, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అశ్వారావుపేట బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కాసాని పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని ఆమె మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు అన్నారు.కాంగ్రెస్ పై ప్రజా వ్యతిరేకత మొదలైందని,మరల వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమేనని ప్రతి దాడులు తప్పవని ఆమె హెచ్చరించారు. ఇకనైనా ఇలాంటి దాడులు ఆపి ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని సూచించారు



## 19వ వార్డులో ఈస్టర్ పండుగకు అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు పూర్తి

19వ వార్డు కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్

**సూర్యాపేట ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**

హుజూర్ నగర్ పట్టణం19వ వార్డులో చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సహకారంతో కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండగ సందర్భంగా చర్చల వద్ద లైట్లను మరియు కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది 19 వ వార్డు చర్చిల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా వార్డుల్లో నిరుపయోగంగా ఉన్న రెండు పాత బోర్లను రిపేర్ చేయించారు మరియు మిషన్ భగీరథ పైప్లైన్ కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని నిరుపయోగంగా పోతున్న మిషన్ భగీరథ పైపులను పంపులను రిపేర్ చేసి వృధాగా వెళ్లే వాటర్ ను పోకుండా కాపాడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ సైదా జిల్లా వర్క్ బోర్డు మాజీ డైరెక్టర్,షేక్ నాగుల్ మీరా,షేక్ మీరా పాషా వల్లపు దాసు రమేష్ కాసాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ తనిఖీ

**(కుమారస్వామి, ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 04**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం అదనపు కలెక్టర్ లత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో భూ భారతి, సాదా బైనమా అలాగే పీడీసీ ఫైల్స్ గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామాలలోని చెరువుల వెట్ ల్యాండ్ గురించి ఎంపీడీవో, వ్యవసాయ, అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నెలవారీ తనిఖీలో భాగంగా ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్,ఏప్రిల్ 04 (ప్రజా తీర్పు ):**

జిల్లాలో నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం (జుఎవీ) గోదాంను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, డబుల్ లాక్ సిస్టమ్ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. గోదాం వద్ద నియమించిన భద్రతా సిబ్బంది విధుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటానికి ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.



## దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ..

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 04**

భారత మాజీ ఉపప్రధాని, సమసమాజ స్థాపకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలో పోస్టర్ శనివారం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. వివిధ దళిత సంఘాల నాయకులు, మేధావులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేపు జరగనున్న జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏప్రిల్, మే, జూన్ (3) నెలల రేషన్ సరఫరా - ఈ నెల 30 వరకు పంపిణి

జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్

**మెదక్, ఏప్రిల్ 04 ( ప్రజా తీర్పు):**



మెదక్ జిల్లా ప్రజలకు సమాచారం మేరకు జిల్లాలో మొత్తం 520 రేషన్ దుకాణాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన (03) నెలల సన్న బియ్యం నిల్వలు రేషన్ సమృద్ధిగా ఉంచబడి, నిరంతరంగా సరఫరా చేయబడుతున్నాయి. జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న (03) నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఈ నెల 30-04-2025 వరకు కొనసాగుతుంది. ప్రతి లబ్ధిదారుడు ఎలాంటి తొందరపాటు లేకుండా సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి సరుకులు పొందవలసిందిగా కోరడమైనది. సరుకుల కొరత లేదా పంపిణీ నిలిచిపోవడం వంటి ఎలాంటి సమస్యలు లేవని స్పష్టంగా తెలియజేయబడుతోంది. అని అన్నారు. జిల్లా పరిపాలన తరఫున సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాము. సంబంధిత అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా పనిచేస్తూ, పారదర్శకంగా మరియు సకాలంలో సన్న బియ్యం సరఫరా జరిగేలా కృషి చేస్తున్నాము. అని చెప్పారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా, గందరగోళానికి లోనుకాకుండా, ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే (03) రేషన్ సరుకులను ఈ నెల 30 వ తేది వరకు పొందాలని విజ్ఞప్తి చేయడమైనది. ఏవైనా సమస్యలు ఎదురైన పక్షంలో సమీప తహసీల్దార్ కార్యాలయం లేదా సంబంధిత సివిల్ సప్లై అధికారులను సంప్రదించవచ్చు. అని వెల్లడించారు.



## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించలి : పృథ్వీరాజ్

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 4 (ప్రజా తీర్పు)**

రైతుల భద్రత విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించే లక్ష్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏల్లారెడ్డిపేట మండలంలో శనివారం "రైతు పొలం బాట" కార్యక్రమం నిర్వహించినట్లు సెస్ ఏ ఏ ఈ పృథ్వీరాజ్ తెలిపారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పర్యవేక్షకులుగా ఆపరేషన్ చీఫ్ ఇంజనీర్ అశోక్, సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ భిక్షపతి విచ్చేశారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సౌకర్యాలను, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరును వారు స్వయంగా పరిశీలించారు. ముఖ్య అంశాలు రైతులకు సూచనలు ఏడిఈ శ్రీనివాసులు ఏ ఏ ఈ పృథ్వీధర్ రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ....పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు,లూజ్ కాంటాక్ట్స్ ఉంటే వెంటనే సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**సిబ్బంది అప్రమత్తత...**

లైన్ మెన్లు మరియు ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది విధి నిర్వహణలో ఖచ్చితంగా భద్రతా నియమాలు పాటించాలని, హెల్మెట్లు, గ్లౌజులు ధరించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

**అవగాహన సదస్సు.. ...**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో విద్యుత్ పొదుపు, బిల్లుల చెల్లింపు, ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.అధికారుల సందేశం. "రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు వారి ప్రాణ రక్షణ మాకు అత్యంత ముఖ్యం" అని చీఫ్ ఇంజనీర్ అశోక్, భిక్షపతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక లైన్ మెన్లు, విద్యుత్ శాఖ సిబ్బంది, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి ని ఖండించిన మాజీ జెడ్పిటిసి

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 4 (ప్రజాతీర్పు)**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గజ్వేల్ లో గల క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడి హేయమైన చర్య అని మాజీ ఎల్లారెడ్డిపేట జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు తీవ్రంగా ఖండించారు. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఆ విషయాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలను అనాలోచిత చర్యలకు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.ఇలాంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.మొదట కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని, ఇలాంటి దిగజారుడు పనులకు పాల్పడటం సమంజసం కాదని సూచించారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే బీఆర్ఎస్ పార్టీ కూడా తగిన విధంగా స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని కోరారు.




## కిమ్స్ లా కళాశాలలో నూతన చట్టాల మీద అవగాహన సదస్సు

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ఏ) ప్రిల్ 4**

స్థానిక కిమ్స్ లా కళాశాలలో జరిగిన శనివారం జరిగిన సమావేశంలో నూతన చట్టాలు అమలు తీరుతెన్నుల గురించి సీనియర్ అడ్వకేట్ మధుసూదన్ రావు బిఎన్ఎస్ , బిఎన్ఎస్ఎస్ (సీఆర్పీసీ )గురించి వివరించారు. భారతీయ న్యాయ సంహిత ( బిఎన్ఎస్ ) 2023 ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ ) స్థానంలో వచ్చిందని విద్యార్థులకు తెలిపారు. భారతదేశంలో 1 జూలై 2024 నుండి బిఎన్ఎస్ , బిఎన్ఎస్ఎస్, బీఎస్ఏ అమలులోకి వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరొ వక్త కే శ్రీనివాస్ బీఎస ఏ (ఎవిడెన్స్ యాక్ట్ ) పై మాట్లాడుతూ భారతీయ సాక్ష్యా అదినీయం (బీఎస్ఏ ) 2023. ఇండియన్స్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో వచ్చిందని తెలియజేశారు. వీరు ఇరువురు వక్తలు కిమ్స్ లా కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని న్యాయ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు వక్తలను శాలువాతో సన్మానించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కుమార్, ఫ్యాకల్టీ వెంకటస్వామి, కొమురయ్య, కిషన్, వంశీ, కీర్తి, ఏఓ రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



## బావిలో కారు పడి 9 మంది మృతి

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అదుపు తప్పిన కారు నీటితో నిండిన బావిలో పడిపోవడంతో తొమ్మిది మంది జలసమాధి అయ్యారు. ఈ ప్రమాదం దిండోరి నగరంలోని శివాజీనగర్ ప్రాంతంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఇండోర్ గ్రామానికి చెందిన సునీల్ దత్తు దర్గోడే తన కుటుంబం, బంధువులతో కలిసి ఒక కార్యక్రమంలో పాల్గొని కారులో తిరిగి వస్తున్నారు. కారు అదుపుతప్పి రోడ్డు పకన ఉన్న నీళ్ల బావిలో పడిపోయింది.

# గ్రామ సభలు జరిగేవి సమస్యల పరిష్కారానికా? దుర్భాషలాడడానికా?

- గ్రామసభలో సర్పంచ్ భర్త వీరంగం, ప్రేక్షక పాత్ర వహించిన అధికారులు

**హుస్నాబాద్ చిగురుమామిడి ఏప్రిల్ 04 (ప్రజాతీర్పు)**



గ్రామసభలు జరిగేవి సమస్యలు పరిష్కరించడానికా? దుర్భాషలాడడానికా? అని గ్రామస్తులు చర్చించుకోవడం గమనార్హం. చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరులో జరిగిన ప్రజా పాలన ప్రగతి నివేదిక గ్రామసభలో సర్పంచ్ భర్త దుర్భాషలాడుతూ వీరంగం సృష్టించడం గ్రామసభనే నిర్వీర్యం చేసినట్లు అయిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. పైగా ఈ గ్రామ సభకు వచ్చిన అధికారుల సైతం నిమ్మకు నీరెత్తినట్లుగా చూస్తూ ఉండడం అధికారుల నిస్సహాయ స్థితికి అద్దం పడుతున్నదని అనుకుంటున్నారు. సహజంగా గ్రామసభలు సమస్యలకు వేదికలు. గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్తే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలి. కానీ కాంగ్రెస్ కు చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు అడిగిన సర్పంచుకు జోడు పదవులు ఉండడం సమంజసమేనా? రెండు జీతాలు ఒకే వ్యక్తి తీసుకోవచ్చా? అని అడిగినందుకు వివరణగా సర్పంచ్ గాని, అధికారులు గానీ సమాధానం ఇవ్వాలి. ఇవేవీ కాకుండా సర్పంచ్ భర్త ప్రశ్నించిన గ్రామ శాఖ అధ్యక్షునిపై చిర్రు బుర్రు లాడుతూ, చెప్పలేని విధంగా దుర్భాషలాడుతూ గ్రామస్తుల సమక్షంలో, అధికారుల సమక్షంలో సదరు కాంగ్రెస్ నాయకుడిని ప్రశ్నించడానికి నువ్వు ఎవడివి? అంటూ సహనం కోల్పోయి అరేయ్, నిన్ను చెప్పుతో కొడతా అంటూ భయభ్రాంతులకు గురి చేస్తూ ఇష్టారీతిలో తిట్టడం ఎంతవరకు సమంజసం అని గుసగుసలాడుకుంటున్నారు. అదే ఒక్కరికి రెండు ఉద్యోగాలు సబబేనా ,డీలర్ షిప్ ఇవ్వాలని చెప్పడంలో తప్పు ఏముందని, దీనికే నిండు సభలో అధికారుల సమక్షంలో, మహిళా సంఘాల సమక్షంలో, వార్డు మెంబర్ల ముందు ఇష్టారీతిగా దుర్భాషలాడడం సర్పంచ్ భర్తకు ఏం అవసరమని గ్రామస్తుల నుండి వస్తున్న ప్రశ్న. ఒక గ్రామానికి ప్రథమ పౌరురాలు భర్త అనే సోయి కోల్పోయి దుర్భాషలాడడం , దీనికి తోడు అధికారులు చోద్యం చూస్తున్నట్లు ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏది ఏమైనప్పటికీ ఈ విషయంపై ఇంతవరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఇలాంటి వారిని ప్రోత్సహించినట్లే అవుతుందని పలువురు అనుకుంటున్న మాట. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే అధికారులు ఖచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందే. ఇలాంటివి జరిగితే ఆదర్శ గ్రామాలుగా ఎలా తీర్చిదిద్దుతారు? లేదంటే గ్రామసభలు సమస్యలకు పరిష్కారం చూపించలేని వేదికలుగా, అభివృద్ధి పథంలో వెళ్లలేని గ్రామాలుగా మారతాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. గ్రామస్తులు అన్నారు.



## వదంతులు నమ్మొద్దు

- గ్యాస్ ఇంధన సరఫరాపై భరోసా ఇచ్చిన పౌరసరఫరాల అధికారి నిత్యానంద్

**మెదక్, ఏప్రిల్ 04 (ప్రజా తీర్పు ):**

మెదక్ జిల్లాలో ఎటువంటి గ్యాస్, ఇంధనం కొరత లేదు అని స్పష్టం చేశారు మెదక్ జిల్లాలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83 మంది మీద క్రిమినల్ కేసులుఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 9391942254 ను సంప్రదించవచ్చు. మెదక్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల ఇంధనం సరఫరా విష యంలో, కూడా ఎక్కడా కొరత లేదని, బుకింగ్ చేసుకున్న వారి కి యధావిధిగా డెలివరీ జరుగుతుందని వదంతులు నమ్మవద్దని ఇజూూ, మెదక్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఇఎంశీ మాట్లాడుతూ, జిల్లాలో న్రూ+ గ్యాస్ సరఫరా కూడా సమృద్ధిగా ఉందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సగటున 2300 సిలిండర్లు బుక్ అవుతుండగా, వాటికి 100 శాతం డెలివరీ జరుగుతోందన్నారు. అదనంగా జిల్లాలోనీ గ్యాస్ గోదాముల్లో సుమారు 4300 సిలిండర్లు నిల్వ ఉండగా, మరో 5000 సిలిండర్లు ట్రాన్సిట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ (న్రూ+) సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 87 పెట్రోల్ బ్యాంకులు మరియు 16 న్రూ+ గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. జిల్లాలో ప్రతిరోజు సుమారు 90 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 110 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం మెదక్ జిల్లాలో 570 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 640 కిలోలీటర్ల డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సరఫరా యంత్రాంగం నిరంతరంగా కొనసాగుతున్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరికట్టేందుకు సివిల్ సప్లైస్, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ మరియు పోలీస్ శాఖల సంయుక్త బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేటి వరకు మెదక్ జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్ల యజమానులు గృహ అవసరాల కోసం (ఇళ్లలో) వాడే 14.2 కేజీల సిలిండర్లను, హోటళ్లు, రెస్టారెంట్లు వ్యాపార సంస్థలలో వాడటాన్ని గుర్తించి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పౌర సరఫరాల శాఖ, పోలీస్, రెవిన్యూ ఆధ్వర్యంలో బృందాలు మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం లేదా చమురు కంపెనీల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి అన్నారు. కాబట్టి గ్యాస్ ఇంధనం కొరత లేదు కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించాలని తెలిపారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**మెదక్, ఏప్రిల్ 4(ప్రజా తీర్పు):**



ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ ల తో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణ అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్లకు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు శిక్షణ సంబంధిత మెటీరియల్ అందజేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు. మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ ప్రతిష్టంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు పోలింగ్ కేంద్రాల వారీగా కనీసము 50 శాతము మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఉగ్ర దాడులకు కుట్ర.. యూపీలో ఓ ముఠా అరెస్ట్

దేశంలోని పలు ప్రాంతాల్లో దాడులకు కుట్ర పన్నిన ఉగ్ర ముఠాను ఉత్తరప్రదేశ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నట్టు గుర్తించారు. లక్నో, ఘజియాబాద్..తదితర ప్రాంతాల్లో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించి...పెద్ద ఎత్తున దాడులు చేసేందుకు ఈ ముఠా ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. విదేశాల నుంచి నిధులు పొందుతున్న ఓ సంస్థ వీరికి సహకరిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. లక్నో రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే సిగ్నల్ బాక్స్‌ను లక్ష్యం చేసుకోవడానికి మీరట్‌కు చెందిన సాకిబ్, మరో ముగ్గురు ప్రయత్నిస్తుండగా వారిని కస్టడీలోకి తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు.

# అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్, 4**



కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ చైతన్యపురిలోని ఎలిమినేటి మాధవరెడ్డి కమ్యూనిటీహాల్ ల్లో అన్ని వికలాంగుల సంఘాలతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్లు 6 వేలు, సామాజిక పెన్షన్లు 4 వేలు, తీవ్ర వైకల్యం గల దివ్యాంగుల పెన్షన్లు 15 వేలకు పెంపు, అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా ప్రయాణ సౌకర్యం, ప్రభుత్వ అన్ని శాఖల సంస్థలలో వికలాంగుల రిజర్వ్ ఉద్యోగాల భర్తీ, 2016 వికలాంగుల హక్కుల చట్టం కచ్చితంగా అమలు, రాజకీయ రిజర్వేషన్లు తదితర హామీలు అమలు చేయనందుకు నిరసనగా..! మే నెలలొ 2 వ తారీఖున అన్ని మండల స్థాయిల్లో నిరసన కార్యక్రమాలు, మే నెల 22 తారీఖున 119 నియోజకవర్గ స్థాయి నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునివ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా, తెలంగాణలోని అన్ని రకాల వికలాంగుల సంక్షేమ అభివృద్ధికి అవసరమైన చర్యల్లో భాగంగా మేనిఫెస్టో రూపకల్పనలో వికలాంగులకు సంబంధించిన పై డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ చేర్చడం జరిగింది. మేనిఫెస్టోతొని ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఈ అంశాల అమలుకు ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమైన చర్య భావిస్తున్నాం. ప్రమాణ స్వీకారం చేసే సమయంలో ఒక మరుగుజ్జు అమ్మాయికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఏ వర్గ సంక్షేమానికైనా పని చేయాలంటే ముందు వికలాంగులకు పనిచేసిన తరవాతె మిగతా వర్గాలకు పనిచేయాలని ముందుకు సాగిన రేవంత్ రెడ్డి నేడు వికలాంగుల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోవడం బాధాకరమైన విషయం. దీనిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంఘాలు సంస్థలు వ్యక్తులతో ఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన కార్యక్రమాలకు చేపట్టడానికి పిలుపునివ్వడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే భవిష్యత్తులో ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని తెలంగాణ సమాజానికి పిలుపునివ్వడం జరిగింది. తద్వారా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు నాగభూషణం, కొల్లి నాగేశ్వరరావు, మొక్క ఉపేందర్, భాగం శ్రీనివాసరావు చౌదరి, ఆంజనేయులు గౌడ్, చిత్రం కృష్ణ,మారవేణి చంద్రశేఖర్ యాదవ్, వేణు గౌడ్ ,కె రాజ్యలక్ష్మి, ధనమ్మ, మాధవి, మరుగుజ్జు మల్లేష్, సైదులు, వెంకటేష్, అశోక్ ముదిరాజ్ తదితరులు దివ్యాంగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో సామాన్యుల రాజ్యం

- అవినీతికి, బ్లాక్ మెయిల్ దందాలకు తావివ్వను
- అందమైన, ఆదర్శవంతమైన కరీంనగర్ గా తీర్చిదిద్దుతా
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

( వకుళాభరణం భానుప్రకాష్
ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 4



"నేనింతే. ఎంత ఎదిగినా ఒదిగే ఉంటా. కష్టపడి పైకి వచ్చిన. నా దగ్గరకు పనుల కోసం వచ్చే ఏ ఒక్కరి దగ్గర పైసలు ఆశించను. వాళ్లకు సేవ చేయడంలోనే నాకు తృప్తి ఉంది. భవిష్యత్తులోనూ ఇట్లానే ఉంటా. నేనెప్పటికీ మీ సేవకుడినే"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేని రీతిలో ముఖ్యంగా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా కార్పొరేషన్ లో సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. "ఇకపై ఆర్యవైశ్యులతోపాటు వ్యాపారాలు చేసుకునే వాళ్లెవరూ భయపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కరీంనగర్ లో సామాన్యుల రాజ్యం వచ్చింది. నా గురించి మీకు తెలుసు. మేయర్, డిప్యూటీ మేయర్ సామాన్యులే. ఇకపై వ్యాపారులను ఎవరూ బెదిరించరు. బ్లాక్ మెయిల్ చేయరు. అందమైన, ఆదర్శవంతమైన కరీంనగర్ ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం"అని చెప్పారు. కరీంనగర్ గాంధీ రోడ్ లోని వైశ్య భవన్ లో ఈరోజు సాయంత్రం జరిగిన "ఆర్యవైశ్య కార్పొరేటర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి" కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతోపాటు పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్న అమిత్ షా, పీయూష్ గోయల్ వంటి టైగర్లు వైశ్యులే. బీజేపీలో అగ్రస్థానంలో ఎంతో మంది వైశ్యులు ఉన్నారు. కరీంనగర్ లో ఇద్దరు వైశ్యులు కార్పొరేటర్లే. ఇకపై ఆర్యవైశ్యులెవరూ భయపడాల్సిన పనిలేదు. ఎందుకంటే సామాన్యుల రాజ్యం వచ్చింది. వ్యాపారులను ఎవరూ బెదిరించరు. బ్లాక్ మెయిల్ చేయరు. నా దగ్గరికి ఎన్నో పనుల కోసం వస్తారు. నేను ఎవరి దగ్గర పైసలు ఆశించను. అవినీతికి నేను దూరం. ఎన్నికల ఖర్చు కోసం దాతల సాయం కోరతా. వాళ్లిచ్చే సాయంతోనే ఎన్నికల్లో ఖర్చు చేస్తా తప్ప... ఎవరినో బ్లాక్ మెయిల్ చేసి, మందిని ముంచి డబ్బులు వసూలు చేయను. బీజేపీ కార్యకర్తలంతా కష్టపడి పనిచేసే వాళ్లే. మీ అందరి ఆశీర్వాదంవల్లే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకున్నా. మీరిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాం. కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా అన్నారు. కరీంనగర్ లో కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని ఎప్పటి నుండో చూస్తున్నా. అభివృద్ధి కన్పించడం లేదు. దానికి కారణం ఆర్యవైశ్యులే. డబ్బులున్నా అభివృద్ధి చేయాలంటే భయపడుతున్నారు. ఇకపై ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. నిజాయితీగా, పారదర్శకంగా పనిచేయండి. అట్లాంటి వాళ్లకు పూర్తిగా సహకరిస్తా. ఎన్నికలు పారదర్శకంగా జరిపి ఆర్యవైశ్య సంఘ ఎన్నికలు జరిపి కార్యవర్గాన్ని ఎన్నుకోండి. ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉండండి. మీరు పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించకుంటే నేనే ప్రత్యేకంగా ఎన్నికల టీంను నిలబెడతా అని మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.



## ఆస్తి పన్ను ఏప్రిల్ నెలలో చెల్లించండి 5 పర్సెంట్ రాయితీ పొందండి - డిసీ వాణి

(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్ 4

మల్కాజ్గిరి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్ లో ప్రభుత్వం అందిస్తున్న ఆస్తి పన్నుపై 5% ఎర్లీ బర్డ్ రాయితీ పై అవగాహన సమావేశము నిర్వహించారు. ఘట్కేసర్ , ఏదులాబాద్ లో గల కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపులపై జరిగిన ఈ సమావేశంలో ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించే పౌరులకు ప్రభుత్వం అందిస్తున్న 5% ఎర్లీ బర్డ్ రాయితీ గురించి వివరంగా తెలియజేశారు. డిప్యూటీ కమీషనర్ ఎ.వాణి మాట్లాడుతూ, నిర్ణీత గడువు 01/ ఏప్రిల్/2026 నుండి 30/ ఏప్రిల్/2026 లోపు ట్యాక్స్ చెల్లించడం ద్వారా పౌరులు ఈ 5% రాయితీ ప్రయోజనాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే, సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధికి తోడ్పడవచ్చని అన్నారు మరియు కాలనీ వాసుల తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పౌరులు తమ ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు . వీలైనంత త్వరగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, తమ కాలనీల్లోని వారికీ ఈ సమాచారం చేరవేసి, అందరూ రాయితీ ప్రయోజనాన్ని పొందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ థ్రిల్లర్.. గుజరాత్‌పై ఉత్కంఠ విజయం.. జురెల్, బిష్ణోయ్ విజృంభణ

ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య పోరు అభిమానులకు పసందైన విందు అందించింది. ఆఖరి బంతి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరులో గుజరాత్‌పై రాజస్థాన్‌దే పైచేయి అయ్యింది. రాయల్స్ నిర్దేశించిన 211 పరుగుల లక్ష్యఛేదన కోసం ఆఖరి ఓవర్‌లో విజయానికి 11 పరుగులు అవసరమైన దశలో గుజరాత్ నాలుగు పరుగులు చేసి వికెట్ కోల్పోయి ఓటమి వైపు నిలిచింది. తుషార్ దేశ్‌పాండే సమయోచిత బౌలింగ్‌తో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. ఛేదనలో ఓపెనర్ సాయి సుదర్శన్(44 బంతుల్లో 73, 9ఫోర్లు, 3సిక్స్‌లు) బాధ్యాతాయుత అర్ధసెంచరీతో ఆకట్టుకోగా, సహచరుల నుంచి సహకారం కరువైంది. బట్లర్(26), కెప్టెన్ రషీద్‌ఖాన్(24), రబాడ(23 నాటౌట్) పోరాడినా ఆఖరి మెట్టుపై గుజరాత్ బోల్తా కొట్టింది. భారీ లక్ష్యఛేదనలో గుజరాత్‌కు మెరుగైన శుభారంభం దక్కింది. గిల్ గైర్హాజరీలో అరంగేట్రం ప్లేయర్ కుమార్ కుశాగ్ర(18)తో కలిసి సుదర్శన్ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. రాయల్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ సుదర్శన్ 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో విజృంభించాడు. అయితే మిడిలార్డర్‌లో ఫిలిప్స్(3), సుందర్(4), తెవాటియా(12), షారుఖ్‌ఖాన్(11) స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేకపోయారు. ఇంప్యాక్ట్ ప్లేయర్ రవి బిష్ణోయ్(4/41) నాలుగు కీలక వికెట్లు తీసి గుజరాత్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. అంతకుముందు ధ్రువ్ జురెల్(42 బంతుల్లో 75, 5ఫోర్లు, 5సిక్స్‌లు), జైస్వాల్(55) అర్ధసెంచరీలతో రాజస్థాన్ 20 ఓవర్లలో 210/6 స్కోరు చేసింది. జురెల్ తన ట్రేడ్‌మార్క్ షాట్లతో అలరిస్తూ జట్టు భారీ స్కోరుకు కారణమయ్యాడు. రబాడ(2/42) ఆకట్టుకున్నాడు.


### సంక్షిప్త స్కోర్లు

రాజస్థాన్: 20 ఓవర్లలో 210/6(జురెల్ 75, జైస్వాల్ 55, రబాడ 2/42, అశోక్ 1/37),

**గుజరాత్:**


20 ఓవర్లలో 204/8(సుదర్శన్ 73, బట్లర్ 26, బిష్ణోయ్ 4/41, దేశ్‌పాండే 1/24)



# అందంతో గత్తరలేపిన రాజాసాబ్ ముద్దుగుమ్మ రిద్ది కుమార్..

అందాల ముద్దుగుమ్మ రిద్ది కుమార్.. ఈ అమ్మడు రాజ్ తరుణ్ హీరోగా నటించిన లవర్ అనే సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసింది. లవర్ సినిమాలో అందం, అభినయంతో కట్టిపడేసింది రిద్ది కుమార్. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది. ఈ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. రాధేశ్యామ్ సినిమాలో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఈ బ్యూటికి అనుకున్నంతగా అవకాశాలు కూడా టాలీవుడ్ లో రావడం లేదు. ఇటీవలే ప్రభాస్ హీరోగా నటించిన రాజా సాబ్ సినిమాలో నటించింది. రాజా సాబ్ సినిమాలో ఓ హీరోయిన్ గా నటించింది కానీ ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. రాజాసాబ్ సినిమాలో గ్లామరస్ గా కనిపించి కవ్వించింది ఈ సుందరి. కానీ తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోతుంది. అలాగే అటు మలయాళంలోనూ వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. నెట్టింట గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ కవ్విస్తుంది. కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుంది. ప్రస్తుతం గ్లామర్ రోల్స్ లోనూ కనిపిస్తూ మెప్పిస్తుంది రిద్ది కుమార్.





## క్యూట్ బ్యూటీ శివాని నాగారం అదరగొట్టిందిగా

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. సినిమా సినిమాకు కొత్త కొత్త అందాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. ఈ క్రమంలోనే ముద్దుగుమ్మ శివాని నాగరం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఈ అమ్మడు కేవలం నటి మాత్రమే కాదు గాయని , కూచిపూడి నృత్యకారిణి కూడా.. ఈ ముద్దుగుమ్మ 2024లో విడుదలైన "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రంలో ఆమె సుహాస్ సరసన లక్ష్మి పాత్రలో నటించి, తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. శివాని ఈ అవకాశాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చిన ఆడిషన్ మెసేజ్ ద్వారా పొందింది, మొదట హీరోయిన్ స్నేహితురాలి పాత్ర కోసం వెళ్లి, తర్వాత హీరోయిన్‌గా ఎంపికైంది. ఇక ఇటీవలే ఈ సుందరి లిటిల్ హార్ట్స్ అనే సినిమాలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాకుండా, శివాని గాయనిగా కూడా తన ప్రతిభను చూపించింది, ఆరంభం అనే సినిమాలో అమాయకంగా అనే పాటను ఆలపించింది, ఇది ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ.. తన ఫొటోలతో అభిమానులను ఆకర్షిస్తోంది. ఆమె తన సహజమైన అందం, నటనా నైపుణ్యంతో యువతలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంటుంది. శివాని హైదరాబాద్‌కు చెందిన తెలుగు అమ్మాయి. తెలుగు నటీమణులకు సినిమా రంగంలో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటుంది ఈ భామ. ఇటీవలే సుహాస్ సరసన హే బలవంత్ అనే సినిమాలో నటించింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020